

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 83

బుధవారం 24-6-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 పైసలు

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి
* బసంత కుసుమాకర రస *
మూత్రవ్యాధులను, వార్ధక్య సంబంధమైన వ్యాధులను నివారించును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
18/1 & 19, లోయర్ విజిపూర్ రోడ్,
కలకత్తా - 1.

మంత్రులు, శాసనసభ్యుల ఆస్తిపాస్తుల ఆరా:

అధిష్ఠానవర్గం యోచన

వివరాలు అందజేయని కాంగ్రెస్ వారిపై కఠినచర్యలకు సంకల్పం

లక్నో, జూన్ 23:

శాసనసభ్యులు, ఇంకా అంతకుపైనఉన్న సర్వకాంగ్రెస్‌వాదుల ఆస్తులను అప్పులను గురించి దర్యాప్తు సాగించడానికి వీలుగా ఒక ప్రతిపాదనను గూర్చి కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ఆలోచన చేస్తున్నట్లు తెలియవస్తున్నది.

ఎం. ఎల్. ఏ., లను, ఎం. ఎల్. సీ. లను మంత్రులను, ఎం. పీ. లను, ఇతర కాంగ్రెస్ నాయకులను, వారివారి ఆస్తులను, అప్పులను గురించిన వివరాలతో స్టేట్‌మెంట్లను అందజేయవలసిందిగా అధిష్ఠానవర్గం వీరందరిని తిరిగి కోరవచ్చునని, అట్లా స్టేట్‌మెంట్లను సమర్పించని వారిపైనా, తప్పుడు స్టేట్‌మెంట్లు ఇచ్చిన వారిపైనా, చర్య తీసుకుంటుందని గూడా తెలియవస్తున్నది.

పూర్వం కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ఇటువంటి ఆదేశాలనే జారీ చేసివున్నదిగాని, శాసనసభ్యులలోను, మంత్రులలోను 100 కి 60 మందిగూడా ఆ ఆదేశాలను పాటించే జాడ కన్పించడంలేదు.

అందువల్ల ఇప్పుడు కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ఇందులో కొంత సడలింపుగూడా చేసుకోవలసి వస్తుందని తెలుస్తున్నది. ఏమే శాసనసభ్యులు, మంత్రులు, పదవులలోనూ, అధ్యక్షులు సభ్యులుగూర్చి, ఏమే శాసన సభ్యులు, మంత్రులుగూర్చి, అనుమానాలు అభివ్యక్తం చేయబడినయో, వారి ఆస్తులను గూర్చి దర్యాప్తు, పరిశీలన జరిగించడానికి గూడా యోచన జరుగుతున్నది. (నా ఫొన్.)



జూన్ 25న పూర్తి గ్రహణం

న్యూఢిల్లీ, జూన్ 22:

జూన్ 25 తెల్లవారుఝామున పుండగా సంపూర్ణ చంద్రగ్రహణం సంభవిస్తుంది. గ్రహణ ప్రారంభం దేశంలో ఒక్క తూర్పు కొసలో తప్ప తక్కిన అన్ని ప్రాంతాలలోను సూర్యోదయానికిముందు కన్పిస్తుంది. గ్రహణంయొక్క సంపూర్ణ స్థితియొక్క మొదలు దక్షిణప్రాంతాలలోను, పశ్చిమప్రాంతాలలోను సంప్రాప్తమయినాక ముందుమాత్రమే కన్పిస్తుంది.

సంపూర్ణగ్రహణ సమయ్ సాధారణ నియమాలు, హైదరాబాదులో ఏ ప్రాంతంలోనూ కనబడవు.

రవాణా విమానాలు

సప్లయికి రష్యా సంసిద్ధత

న్యూఢిల్లీ, జూన్ 23:

సోవియట్ యూనియన్ భారత్‌కు రవాణా విమానాలను విస్తారంగా ఇస్తానని అన్నట్లు తెలిసింది. వీటిలో హెలికాప్టర్లు ఎ. ఎన్. 12 విమానాలు విశేషంగా వుంటాయట.

ఇందుకు సంబంధించిన వివరాలను సోవియట్ ప్రభుత్వ ఉపప్రధాని మికోయాన్, ఆయనతోవచ్చిన ప్రతినిధులూ భారతప్రభుత్వ ఉన్నతోద్యోగులతో చర్చలు జరిపారట.

లోగడ రష్యా భారతదేశాలు సాంకేతిక నిపుణులతో చేసుకొన్న ఒప్పందం ప్రకారం రవాణాసిబంధనవీ పనే శాయని తెలిసింది. ఎ. ఎన్. 12 విమానాలకు కావలసిన స్పేరు ఇంజన్లను కూడా రష్యన్లు ఇచ్చారు. సాధనసామగ్రిని పరిమ్మైన స్థితిలో వుంచటం ఎట్లాగో భారతీయులకు నేర్పబడుతున్నది.

ఉపాధ్యాయులకు ప్రోత్సాహం

హైదరాబాద్, జూన్ 22:

పాఠశాలలో మంచి ఫలితాలకు కృషి చేసిన ఉపాధ్యాయులకు హయర్ గ్రేడు వేతనము ఇవ్వడము ద్వారా వారి కృషిని గుర్తించడము సబబుగా వుండగలదని ఆర్థిక మంత్రి డాక్టరు యం. చెన్నారెడ్డి నేటిరాత్రి ఇక్కడ చెప్పారు.

నర్సాపూర్ పరీక్షలో రాష్ట్రమంతకు ప్రథమ శ్రేణిలో ప్యాసయిన మాధవరావు శతరులకు బహుమతి ఇవ్వడానికిగాను నర్సతుంగ నర్సాపూర్ పాఠశాలలో ఏర్పాటు అయిన సభలో మాట్లాడుతూ ఆర్థికమంత్రి పైవూచన చేశారు. ఈ సంవత్సరము కూడా ఈ పాఠశాలలో మాటికి నూరుమంది ప్యాసయినారు.

అటువంటి పాఠశాలలను ఆర్థికముగా ఆదుకోవడము తమ అభిమతమనీ, ప్రవేటు పాఠశాలల సమర్థత అందరికీ తెలిసిందేనని, అన్ని పాఠశాలలు ప్రవేటురంగము వుండటము మంచిదేమో నని విన్నవన్నదనీ డాక్టరు రెడ్డి అన్నారు. నర్సతుంగ పాఠశాల నిర్వహణ చూచిన తరువాత ప్రవేటు పాఠశాలల సామర్థ్యమువట్ట తమ విశ్వాసము మరింతన్నరపడుతోందని ఆర్థికమంత్రి అన్నారు.

కైరోలో భారత సైనిక ప్రతినిధివరం

కైరో, జూన్ 22: 18 మంది సైనికాధికారులతో కూడిన భారత సైనిక ప్రతినిధి వర్గమొకటి నేడు కైరో చేరుకున్నదని మధ్యప్రాచ్య వార్తాసంస్థ ప్రకటించింది. వారు అయిదురోజులు పర్యటిస్తారు.

ఈ బృందం ఇరాన్, యుగోస్లావియాలను సందర్శించింది. సమైక్య అరబ్ రిపబ్లిక్ పర్యటన పూర్తికాగానే వారు న్యూఢిల్లీకి బయల్దేరారు.

స్థానిక సంస్థలకు స్వయంపాలనాధికారం

అధికం చెయ్యాలని మద్రాస్ మేయర్ విజ్ఞప్తి

వెల్లూరు, జూన్ 23:

స్థానికసంస్థలు తమ అభివృద్ధి కార్యక్రమాలను సుగమంగా అమలు జరుపుకోగలందులకు వీలుగా, ఆ స్థానికసంస్థలకు అధికమైన స్వయం పాలనాధికారాన్ని ఇవ్వాలని మద్రాసు మేయరు శ్రీ ఎస్. కృష్ణమూర్తి మొన్న శనివారం నాడు ఇచ్చట మాట్లాడుతూ అన్నారు.

పురపాలక సంఘాలుగల పట్టణాలలో జనాభా అధికం అవడంచేత, ఆ పురపాలక సంఘాల బాధ్యతలుగూడా అధికమైనాయని, ప్రతి పురపాలక సంఘ సభ్యుడు ప్రతిదినము కనీసంగంట వొప్పున క్రమ దానం చెయ్యడం మంచిదనిగూడా ఆయన చెప్పారు.

క్రైస్తవ ఆలయాలు

పాడుచేసినవారి అరెస్టు

త్రివేంద్రం, జూన్ 23:

క్రైస్తవ దేవాలయాలను పాడు చేయడంతో సంబంధంవున్నట్లు అనుమానింపబడుతున్న దోషులు అరెస్టు చేయబడినట్లు కేరళ ముఖ్యమంత్రి శ్రీ శంకర్ నేడు తెలియజేశారు. ఈ అరెస్టు చేయబడినవారు ఒక మూడు కేసులకు సంబంధించినవాళ్లు.

ఇటువంటి 16 కేసులలో 8 కేసులకు సంబంధించి దోషులుగా భావించబడినవారు ఇంతవరకు అరెస్టు చేయబడినారని, వీరిలో చాలామంది మాజీ దొంగలనిగూడా ఆయన చెప్పారు.

స్టాక్‌హోమ్‌లో కృశ్చేవ్ అపహరణకు కుట్ర

పోలీసులు విచ్ఛిన్నంచేసిన వైనం: ఒక విదేశీయుని అరెస్టు

స్టాక్‌హోమ్, జూన్ 23:

శ్రీ కృశ్చేవ్‌ను అపహరించటానికి కొందరు పన్నిన కుట్రనుపోలీసులు విచ్ఛిన్నం చేశారని స్టాక్‌హోమ్‌లోని ప్రముఖ దినపత్రిక 'డాగెన్స్ నైహెటర్' వ్రాసింది.

ఈ వార్తాపత్రికలో ఇంకా ఇలా ఉన్నదిట: నిన్నటిదినం నేలదిమంది రాజకీయఖైదీల విడుదలకుకోరి అందుకు శ్రీ కృశ్చేవ్‌ను అడ్డుగా ఉంచదలచి ఒక విదేశీయుడు మరో ముగ్గురితోచేరి కుట్రపన్నాడు ఆ విదేశీయుని పోలీసులు అరెస్టుచేశారు. అతడు ఎవరైనదీ గుర్తు తెలియలేదు.

ఈ నలుగురూ శ్రీ కృశ్చేవ్‌ను చంపదలచినట్టు మొదట పోలీసులకు సమాచారం అందింది.

శ్రీ కృశ్చేవ్ ఉంటున్న హాగా మందిరం చుట్టుప్రక్కలఉన్న మైదానంలో తబ్బాడుతున్న ఈ విదేశీయుని పోలీసులు వసీకట్టారు. స్టాక్‌హోమ్ పరిసర ప్రాంతంలో ఒకచోట అతనిని అరెస్టుచేశారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ ధృవీకరణ

కృశ్చేవ్‌పై ప్రమాదకరమైన కుట్ర చేసున్నదనే అనుమానంపై 30 ఏళ్ల విదేశీయుని అరెస్టు చేసినట్లు నేడు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెల్లడిచేశారు.

అయితే శ్రీ కృశ్చేవ్ మకాంమేస్తున్న ఇంటి పరిసరంలో ఎటువంటి దుర్ఘటన జరగలేదని ఆయనచెప్పారు. అరెస్టు చేయబడిన వ్యక్తి, పేరేమిటో ఆయన తెలియచేయలేదు.

ప్రాచ్య ఖండ రక్షణ

అమెరికా కృతనిశ్చయం

లండన్, జూన్ 22:

ఆగ్నేయాసియాలో కమ్యూనిస్టు అతిక్రమాలను అరికట్టేందుకు అమెరికా అత్యంత ప్రాధాన్యమిచ్చి, అవసరమైన చర్యలన్నీ తీసుకొంటోంది.

దక్షిణ వియత్‌నామ్‌లో విమాన బలగాన్ని పెంచాలని కంబోడియా, తాయ్‌లాండ్‌కు 5 ఒడలో కొత్త అయుధాలనూ, సామగ్రినీ పంపుతున్నది.

హాంగ్‌కాంగ్‌వద్ద నవ్యమ నౌకాదళం తాలూకు నౌకలు 7 సర్వసిద్ధంగా ఉంచబడ్డాయి. అయితే ఎక్కడో ఏదో సంభవిస్తే పంపటానికి వాటిని అట్లా వుంచారనేది వరికాదని అధికారులు అన్నారు.

పోతే, లావోస్‌లో బ్రిటన్, భారత్, అమెరికా, కెనడా తాయ్‌లాండ్, ద, వియత్‌నామ్‌ంరాయబారులు నేడు అక్కడి పరిస్థితిపై సమీక్షించి సంప్రతింపులు జరిపారు. తిరిగి బుధవారం కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు.

అక్కడి తటస్థవాదులు బహుమతిక సంఘంలోని పోలాండ్ ప్రతినిధి ఒక వెంటనే జులై ప్రతిపత్తి దేశం వెళ్లి నేడు తిరిగి వచ్చారు. తటస్థ వెళ్ళినప్పుడు ఇక పోలాండ్ ఈ సంఘంలో పాల్గొనదేమోననే ఊహాగానం జరిగింది. అదంతా అబద్ధమనీ, సంప్రతింపులకు సమే అయిన వెళ్లారనీ ఇప్పుడుతేలింది.

లావోస్‌పై అమెరికా విమానాల గస్తీ ఆపు చేసేందుకు ప్రధాని సువన్నఫౌమా రెండు పక్షాలతో సూచించారు. ఒకటి- సాధిలావో పేనలు కాల్పులు విరమించి, ఇటీవల స్వాధీనం చేసుకొన్న తటస్థ స్థావరాలను ఖాళీచేయటం రెండు-ఉత్తర వియత్‌నామ్ సేనలు లావోస్ నుంచి నిష్క్రమించారు.

పాలిటెక్నిక్‌లలో ఫిలిం టెక్నాలజీ

ముఖ్యమంత్రి ప్రకటన: భారత ప్రభుత్వ బహుమతి పొందిన కళాకారులకు అకాడమీ సన్మానం

హైదరాబాద్, జూన్ 23:

రాష్ట్రంలోని వివిధ పాలిటెక్నిక్‌లలో ఈ విద్యాసంవత్సరము నుండే 'ఫిలిం టెక్నాలజీ' ప్రవేశపెట్టనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గతరాత్రి ఇక్కడ వెల్లడించారు. ఫిలిం పరిశ్రమకు ఇతోధిక ప్రోత్సాహ నివ్వడానికి ప్రభుత్వము కృతనిశ్చయముతో వున్నదనికూడా ఆయన హామీ ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ గతరాత్రి రవీంద్రభారతిలో భారతప్రభుత్వ ఫిలిం బహుమానాలను పొందిన చలనచిత్ర నటీనటులకు, దర్శకులకు, నిర్మాతలకు ఘనమైన సన్మానము చేసినది. ఈ సందర్భంలో జరిగిన సభకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతవహించారు. వారి సతీమణి రాఘవమ్మ కళాకారులకు బహుమానాలను అందజేశారు.

'మా తెలుగు తల్లికి మల్లె పూదండ' అన్న గేయాలాపనతో సన్మానసభ ప్రారంభమైనది. అకాడమీ సంయుక్త కార్యదర్శి శ్రీ యం. యస్. పద్మారావు ముఖ్యమంత్రికి స్వాగతము పలికారు.

అకాడమీ అధ్యక్షులు శ్రీ పసల సూర్యచంద్రరావు తమ నివేదికలో గత ఆరేళ్లుగా అకాడమీ సాగించుచున్న కార్యక్రమాలను వివరించారు. ఈ సంవత్సరము మొట్టమొదటిసారిగా చలనచిత్రాలనుకూడా అకాడమీలో ఏర్పరచామనీ, తత్ఫలితమే నేటి సన్మానసభ ఏర్పాటుగావడమనీ ఆయన అన్నారు. అకాడమీలో నాట్యము, నాటకము, సంగీతము, నృత్యములకు వివిధశాఖలు ఏర్పడి పనిచేస్తున్నట్లు ఈ శాఖల ప్రోత్సాహానికి అకాడమీ వున్నంతలో కృషిచేస్తున్నట్లు వివరించారు. 'ముఖ్యమంత్రిది అమృతహస్తము' ఆయన చేతిమీదుగా జరిగిన ఏ కార్యక్రమము అయినా మూడు పువ్వులు అరు కాయలుగా వర్ధిల్లుతుంది" అని శ్రీ సూర్యచంద్రరావు అన్నారు.

చలనచిత్రాలకు సంబంధించిన దర్శకులు, నిర్మాతలు, కళాకారులకు ఆర్థికముగా అకాడమీ పోయం ప్రత్యేకముగా చేయవలసిన అవసరము వుండదని, తమ కళాకౌశలముద్వారా తెలుగు నాటికి పేరుతెచ్చిన ఈ కళాకారులను గౌరవించడమే అకాడమీ ఉద్దేశ్యమనీ ఆయన అన్నారు. అకాడమీ బహుమతులను స్వీకరించడానికి స్వయంగా హాజరైన ఫిలిం పరిశ్రమకు సంబంధించిన కళాకారులకు వారు ధన్యవాదాలు చెప్పారు.

సన్మానసభకు అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇలా అన్నారు: "ప్రభుత్వముగా రాజధాని నగరములో ఈ సన్మానసభ జరగడము అందరికీ సంతోషదాయకము. ముఖ్యముగా ఈ సంవత్సరము 'నర్తనశాల' చిత్రము రాష్ట్రపతి బహుమానాన్ని పొందడము, జకార్తాలో కూడా ఉత్తమ చిత్రముగా పరిగణించబడడము ఆంధ్రులందరికీ గర్వకారణము. ఈ చిత్ర నిర్మాత, దర్శకుడు, కళాకారులందరికీ నా హృదయపూర్వకమైన అభినందనలు తెలియుచున్నాను.

మీకు తెలుసు. ఇక్కడ చలనచిత్ర నిర్మాణాన్ని ప్రోత్సహించాలని ప్రభుత్వముచేసిన నిర్ణయము దీనిని శీఘ్రముగా అమలు జరిపి అనేకకల్పములతో వున్నాము. ఈ నిర్ణయాన్ని తప్పకుండా అమలు చేస్తాము. మరొకవిషయం; ఈ సంవత్సరమునుండే రాష్ట్రంలోని పాలిటెక్నిక్‌లలో 'ఫిలిం టెక్నాలజీ' విభాగాన్ని కూడా ప్రవేశపెట్టాలని ప్రభుత్వము నిర్ణయించింది.

'అలాగే స్త్రీల కళాశాలల్లో నృత్యసంగీతములను వృద్ధిచేయాలనికూడా సంకల్పించాము ముఖ్యంగా ఈ కళాశాలల్లో 'నృత్యనాటికలను' వృద్ధిచేయాలని నా అభిప్రాయం. ఆ మహా భుజేశ్వర్ కాంగ్రెస్ మహాసభలకు వెళ్లినప్పుడు అక్కడ ప్రదర్శించబడిన కళారూపాలన్నీ ఆ రాష్ట్రంలోని స్త్రీల కళాశాలల విద్యార్థినులు ప్రదర్శించినవే. మనము కూడా ఇక్కడ ఈ విధముగా అనుసరించాలని నా అభిప్రాయం. ఇందుకుఖర్చుకూడా ఎక్కువ వుండదు. అకాడమీవారు ఈ స్వల్పమైన ఖర్చు భరించగలిగితే సంతోషమే. లేదా దీనిని భరించడానికి నేనమాత్రము సంసిద్ధమే. మనకు చాలా స్త్రీల కళాశాలలు వున్నాయి. హైదరాబాద్, గుంటూరు, కర్నూలు, విశాఖపట్నంలలో వీటిలో ఈ 'నృత్యనాటికల' అభివృద్ధికి చక్కని పథకాన్ని అమలు జరుపనున్నాను.

'రాష్ట్రప్రభుత్వము మరొక నిర్ణయం కూడా చేసింది. ఉత్తమచిత్రానికి రెండవ ఉత్తమ చిత్రానికి ఉత్తమ కళాకారులకు ఇక మీదట రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలోకూడా బహుమానాలు ఇవ్వాలని సంకల్పించాము. వీటికొరకు మనము పెద్దపెత్తున సభ ఏర్పాటుచేసి కళాకారులను, దర్శకులను, నిర్మాతలను సన్మానించితే వారికి ప్రోత్సాహకరముగా వుంటుంది. తెలుగు జాతి చరిత్ర కళాకారులు చాలామంది సందర్భాలు చిత్రాలలో నటించి పేరుతోపాటు డబ్బుకూడా సంపాదించారు. సంతోషం. మన నటీనటులు తమిళము, హిందీ చిత్రాలలోకూడా నటిస్తున్నారంటే మన మందరము గర్వపడాలి. అందువల్ల మన తెలుగు కళాకారులకు ఆంధ్రప్రజల ఆదరాభిమానాలు పుష్కలంగా వున్నాయని మనము ఇల్లాంటి సన్మానాలద్వారా రుజువుచేయాలి."

బహుమాన గృహీతలయ్యిన ప్రఖ్యాత సినిమా నటి కుమారి జమున కృతజ్ఞత తెలుపుతూ తమకు అకాడమీవారుచేసిన గౌరవానికి ఎంతో ఆనందిస్తున్నామని అన్నారు. ఇల్లాంటి శుభసమయంకోసమే తామంతా ఎన్నో సంవత్సరాలుగా ఎదురుతెన్నులు చూస్తున్నామని కుమారి జమున వెల్లడించారు.

రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమకు ప్రోత్సాహమివ్వడానికి ప్రభుత్వము చేసున్న ప్రయత్నాలకు ఆమె హర్షించారు. వీటి ఫలితముగా ఇక్కడ పరిశ్రమ గట్టి పునాదులపై స్థిరపడిపోగలదని ఆమె ఆశించారు.

"ఇల్లాంటి సన్మానసభలు ఇక్కడ ఇట్టా జరుగుతూవుండాలనీ, నేను సన్మానాలు అందుకోవడానికి ఇక్కడికి వస్తూవుండాలనీ నా ఆశ" అని కుమారి జమున అన్నారు.

అకాడమీపక్షాన శ్రీమతి రాఘవమ్మ బ్రహ్మానందరెడ్డి ఈ క్రిందివారికి బహుమతులు అందజేశారు:

శ్రీమతి లక్ష్మీరాజ్యం, శ్రీ శ్రీధరరావు (నర్తనశాల నిర్మాతలు), శ్రీ ఎ. శంకరరెడ్డి (లవకుశ నిర్మాత), శ్రీ బి. ఎస్. రంగా (అమరశిల్పి జక్కన్న) శ్రీ సి. నుందరం (మూగమనసులు నిర్మాత) శ్రీ కమలాకర కామేశ్వరరావు (నర్తనశాల దర్శకుడు) సి. పుల్లయ్య (లవకుశ దర్శకుడు) శ్రీ అదుర్తి సుబ్బారావు (మూగమనసులు దర్శకుడు).

అకాడమీ బహుమతులను పొందిన కళాకారులు.

కుమారి జమున (మూగ మనసులు) శ్రీ ఎస్. వి. రంగారావు (నర్తనశాలలో కీచకపాత్రధారి) శ్రీ టి. ఎల్. కాంతారావు (లవకుశ)

అకాడమీపక్షాన నర్తనశాల కళాదర్శకుడు శ్రీ టి. వి. ఎస్. శర్మగారికుకూడా బహుమతులు ఇవ్వబడినవి.

సన్మానసభకు హాజరుకాలేకపోయిన ఇతర బహుమానగ్రహీతలు శ్రీమతి సావిత్రి, శ్రీమతి అంజలీదేవి, శ్రీమతి సరోజాదేవి, శ్రీయుతులు అక్కినేని నాగేశ్వరరావు, గుమ్మడిలక్ష్మాన అకాడమీ బహుమతులను అయా చిత్రాల దర్శకులు అందుకున్నారు.

కళాకారులను, దర్శకులను, నిర్మాతలను అకాడమీపక్షాన శ్రీ శ్యామాయ్యంగార్ పరిచయం చేశారు.

శ్రీ యం. యస్. పద్మారావుగారి వ్యూహాత్మకమైన ప్రసంగముతో సభ జయప్రదముగా ముగిసింది.



తూర్పు మరియు పశ్చిమ గోదావరి, కృష్ణా & గుంటూరుజిల్లాలకు చీఫ్ స్టాకిస్టులు:
మెసర్స్. స్థాంతర్దు ఎలెక్ట్రిక్ కో., పార్కురోడ్డు, విజయవాడ.
—CHARI

ధూమపానమునకు, బహుళీకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి
పనామా



పనామా
ప్రత్యేకతతో చేయువారు,
(గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి - 56
ఇవి చివరి పీల్చువరకూ మంచివి
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ
GT. (P) 634 TL
Greens' Advtg.

* వర్గ ప్రకటనలు *

కావలెను

P.U.C;S.S.L.C; H.S.C & S.S.C పాసు లేక ఫెయిల్ అయిన విద్యార్థులనుండి టెలిగ్రాఫ్ రైల్వేశాఖలో రు. 120 నుండి 160 జీతంపై ఉద్యోగములు సంపాదించుటకు టెలిగ్రాఫిస్టులు, సిగ్నలర్లు మరియు జనిస్టేంటు స్టేషన్ మాస్టర్ల శిక్షణ పొందుటకై దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రాస్పెక్టస్ మరియు దరఖాస్తు ఫారములకు రు. 1 మనియార్డరు ద్వారా పంపవలెను. శిక్షణ కాలము 60 రోజులు మాత్రమే వుండగలదు. Telegraph Training Centre, Krishnamachari Road, Vellar (Regd. by the Govt.)

ప్రకటన

శ్రీ కోవసీమ లోనుబాబు కాటేజ్ ఇండస్ట్రియల్ స్కూలు

బి. అగ్రహారము,

అమలాపురం తూ. గో. జిల్లా

ఈ టెక్నికల్ స్కూలునందు టైలరింగు అండ్ ఎంబ్రాయిడరీ 2 నెలలు, కార్పెంటరీ అండ్ క్యాబినెట్ మేకింగ్ 3 నెలలు, వీవింగ్ అండ్ స్పిన్నింగ్ (అగ్రికల్చర్ పద్ధతిలో) 2 నెలలు లేదా రు. 2 అండ్ షూమేకింగ్ 2 నెలలు శిక్షణ నివ్వబడును. విద్యార్థులకు పై తరగతి పూర్తి అయినయెడల, హాస్టలు వసతిగలదు. అర్హులగు ఉపాధ్యాయులను తీసుకొనబడును, జూన్ 30 వరకు అప్లికేషనులు తీసుకొనబడును. దరఖాస్తు ఫారములు, యితర వివరములు కావలసినవారు 15 వ. పైసల కవరు పంపినయెడల. కరస్పాండెంటు, 18-6-64

దక్షిణ రైల్వే

Ref: టెండరు నోటీసు నెం. DCE/CN/5 of 64

వివరణ

పై టెండరు నోటీసులోని అంశము 1/2 క్రింద 12 ఎర్త్ మోటారులకు (6 నెం. మిల్ పద్ధతి, మరియు 6 నెం. షూర్ స్టార్టింగ్ పద్ధతి) డ్రైవర్స్ కేజ్, మరియు బాడీ అమర్చుటకు టెండరు పత్రములు కొరకు వేయబడును, ఎర్నెస్టు ధనము డిపాజిట్టు వేయుటకును, టెండర్లు అంగీకరించుటకును మరియు టెండర్లు తిరస్కరించుటకును అధికారులు ఈ క్రింది విధముగా సూచింపబడినవి.

1. టెండరు పత్రములు కొరకు వేయుటకు ఆఖరు తేదీ — 22-6-64
2. ఎర్నెస్టు ధనమునుడిపాజిట్టు చేయుటకు ఆఖరు తేదీ — మ॥ 3 గం॥ 24-6-64
3. టెండర్లు దాఖలు చేయుటకు ఆఖరు తేదీ — మ॥ 1 గం॥ వరకు 25-6-64
4. టెండర్లు తెరచుటకు ఆఖరు తేదీ — మ॥ 3 గం॥ వరకు 25-6-64

డిప్యూటీ చీఫ్ యింజనీరు.

No. DCE/W/496/13 తేది 17-6-64 — కన్స్ట్రక్షన్, హుబ్లీ

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

అమ్మకము నోటీసు

తిరుమల-తిరుపతి దేవస్థానములు తిరుపతి వారికి చెందిన వారి అనుభవములోనున్న గాండ్ల దిన్నె గ్రామము, హిందూపూరు తాలూకా, అనంతపూరు జిల్లాలోని 481-65 ఎకరాల భూములును మరియు సమీప గ్రామమైన రంగాపురం గ్రామంలోని 2-11 ఎకరాల పల్లపు భూములను తేది 6-7-1964 ఉ॥ 11 గంటలనుండియు అవసరమైనచో ఆ తర్వాత దినములలో ఉ॥ 11 గంటలనుండియు ప్రతిరోజు దీనికై నియమించిన దేవస్థానము ఆఫీసరుచేత హిందూపూర్ (టౌన్ల్స్ బంగాళాల్ద జహీరాంగచేమునందు అమ్మబడును. వేలములో పాల్గొనుదలచు ఎర్నెస్టు సొమ్ము డిపాజిట్ (క్రింద రు. 250/- (రెండువందలయాభై రూపాయలు మాత్రం) అమ్మకపు ఆఫీసరుకు చెల్లించవలెను. అమ్మకం అగునెడలనే అధికారి అమోదమునకు లోబడియుండును. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు సమ్మతిపొందినగాని లేక ఏ ఇతర వేమునైనను కారణము తెలుపకయే విదాకరించవచ్చును. పైచెప్పు పాటదారు వేలము ముగిసినదే ఎర్నెస్టు సొమ్ముతోపాటు, అమ్మకపు సొమ్ములో అల్పభాగము తక్షణమే చెల్లించవలసియుండును. అమ్మకమునకయ్యే ఖర్చులు ఇరువురు. మరియు రిజిస్ట్రేషను ఛార్జీలు పాటదారుడే భరించవలెను. ఇతర అమ్మకపు షరతులు, వేలము సమయమునందు తెలుపబడును. పైన తెల్పిన ఎర్నెస్టు సొమ్ము డిపాజిటు ను పెచ్చించుటకు లేక లగ్గించుటకు అమ్మకపు ఆఫీసరునకు అధికారము కలదు.

టి.టి.దేవస్థానములు, తిరుపతి. 17-6-64 — బి. నరసింగరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

విద్యా విషయము

బి.ఎల్.సి, ఆంధ్ర జనరల్ పబ్లిక్ పరీక్షలకు స్త్రీలకు ప్రత్యేకశిక్షణ. Women's Tutorial College, Stree Seva Mandir, 10.A, Cherry Street, Madras-17.

కావలెను

వేతనం 120 రూ॥ నుండి 220 రూ॥ వరకు అనుభవము గల టెలిఫోను ఆపరేటర్లుగను, టెలిగ్రాఫిస్టులుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను, సిగ్నలింగు స్టేషను మాస్టర్లుగను, P.U.C. S.S.L.C; H.S.C; and Matric Pass or failed (boys&girls) శిక్షణ నిచ్చుటకు కావలెను. 1 రు. M.O. పంపినచో పాస్ పెట్టి కోర్సు ప్రారంభింపబడును. Principal B.T. & T.T. College, Brodipet, Guntur-2. (Regd. by Govt.)

టెండరు నోటీసు

కలికిరి పంచాయితీ, చిత్తూరుజిల్లా

నాయిల్పాడు తాలూకా, కలికిరి పంచాయితీకి ఒక 1-HP (One HP) ఎలెక్ట్రిక్ మోటారు సప్లయిచేయుటకు సీల్డు టెండర్లు ఈ క్రింద సంతకము చేసియుండువారిచే 27-6-64 వ తేది సాయంత్రము 3 గంటలకు తీసికొనబడి అదేరోజు 3-30 గంటకు తెరువబడును. టెండరు వేయగోరువారు 100/- డిపాజిట్టు కట్టి టెండరు వేయవలయును. మిగత వివరములు ఆఫీసు పనిచేయు సమయములో తెలిసికొనవచ్చును.

(సం) ఇ. రామిరెడ్డి, కార్యనిర్వాహకోద్యోగి.

దక్షిణ రైల్వే

వేలము నోటీసు

ఇండియా ప్రెసిడెంట్ తరఫున, కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్, దక్షిణ రైల్వే, అయనావరం, మద్రాసు-23 వారి ఉత్తర్వుల ప్రకారము మెసర్స్ చక్రపాణి & కంపెనీ, గవర్నమెంటు లైసెన్సుదారులు, 6, నల్లతంబిచెట్టి వీధి, పాంటూరోడ్డు, మద్రాసు-2 వారిచే యీ క్రింద తెలిపిన స్థలములలో, తేదీలలో, వేళలలో సామానులు, అండర్ ప్రేములు వగైరాలు, లోపాలు తుక్కు సామగ్రి, అనగా కోపేసిన బాయిలర్ ప్లేట్లు, ఎం.ఎస్. తుక్కు-వ్యాపారమునకు ఉపయోగించునవి, బాయిలర్ ట్యూబులు, మరియు యితర అనేక రకములైన తుక్కు సామగ్రి, కొయ్య తుక్కు, రంపపుపొడి వగైరాలవంటి వనికిరాని రైల్వే కోలింగ్ స్టాకు, బహిరంగ వేలంలో విక్రయింపబడును. లైసెన్సుదారులు కావలెను. 1 రు. M.O. పంపినచో పాస్ పెట్టి కేటలాగ్ పంపబడును. Principal B.T. & T.T. College, Brodipet, Guntur-2. (Regd. by Govt.)

టెండరు నోటీసు

(i) పట్టాభిరాం మిలిటరీ స్టేడింగ్ - 'ఇ' డిపో: 1964 జూలై 2 వ తేదీ గురువారం ఉ॥ 9 గంటలకు.

(ii) లోకోవర్క్స్ అండ్ కారేజ్ వర్క్స్, పెరంబూరు: 1964 జూలై 3 వ తేదీ శుక్రవారం ఉ॥ 9 గంటలకు.

(iii) గోల్డన్‌రాక్ వర్క్ షాప్, గోల్డన్‌రాక్: 1964 జూలై 8 వ తేదీ బుధవారము ఉ॥ 10 గంటలకు.

దక్షిణ రైల్వే

నోటీసు

ప్రయాణీకులు రైళ్ళ ప్రయాణము చేయుటకు టిక్కెట్టు కొనుట, విక్రయించుట, పొందుచేయబడిన టిక్కెట్టును యితరులకు మార్చుకుందుట మొదలైనవి, దానికి సంబంధించిన అవరోధములు వగైరాలగూర్చి సవరణలు యిటీవల భారత రైల్వేల చట్టము 1890 కు చేయబడినవని యిందుమూలాన హెచ్చరించదమైనది.

(i) రైలు ప్రయాణపు టిక్కెట్టును అధికారము పొందిన రైల్వేసిబ్బంది వద్దను లేక అధికారము పొందిన రైల్వే ఏజంటువద్దను గురి ఇవ్వబడిన బుకింగ్ ఆఫీసులు, బెట్ ఏజన్సీ, ఏజంట్లు, పోర్టు మరియు ట్రావెల్ ఏజంట్ల వద్ద తప్ప యితరులవద్ద కొనరాదు.

(ii) ఈ విషయమున రైలు ప్రయాణపు టిక్కెటను రైల్వే అడ్మినిస్ట్రేషనుచే అధికారము పొందిన రైల్వే సిబ్బంది, లేక రైల్వే ఏజంట్లు కాక యితరులు అమ్ముటగాని లేక అమ్ముటకు ప్రయత్నించుటగాని చేయరాదు.

(iii) సీటు/బెర్తులకు రిజర్వేషను చేయబడిన రైలు ప్రయాణపు టిక్కెట్టు యితరులకు బదిలీతముగా మార్చరాదు. మరియు రిజర్వేషను చేయబడిన వ్యక్తి లేక వ్యక్తులు మాత్రమే దీనిని ఉపయోగించవలయును.

పై నిబంధనల నుల్లంఘించినయెడల ఈ క్రింది కఠిన చర్యలు తీసుకొనబడును.

(a) మూడునెలల కాలమువరకు కారాగార వాస శిక్ష లేక రు. 250/-ల వరకు అపరాధము లేదా రెండును కలిపి

(b) టిక్కెట్టును దానికై చెల్లించిన రుసుమును రద్దు చేయుట.

(c) అక్రమమైన టిక్కెట్టులో ప్రయాణము చేయు ప్రయాణీకుని భారత రైల్వేల చట్టము 1890 సెక్షను 113 ప్రకారము క్రమమైన టిక్కెట్టు లేని ప్రయాణీకునిగ జమచేసి ఛార్జీలు మరియు అదనపు ఛార్జీలు వసూలు చేయబడును లేక సమీపపు ఒక రోజు వరకు కారాగారవాసశిక్ష విధించబడును.

మద్రాసు-3, 20-6-64 — చీఫ్ కమర్షియల్ మానేజరు తెంతెంటు

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, జూన్ 23: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

11. తెల్ల జొన్నలు	62/63
12. చిన్న జొన్నలు	52/54
13. పచ్చ జొన్నలు	52/53
14. వరిధాన్యము	140/153
15. కందులు	88/91
16. ఎర్రకందులు	80/88
17. పెసలు	80/86
18. మినుములు	65/67
19. అలసెలు	
20. శనగలు	69/70
21. ఉలవలు	43/44
22. బీర్లము	75/95
23. మిర్చి	160/205
24. చింతపండు	80/105
25. ఉలిగడ్డ	19/24.50
26. గోధుమలు	90/96
27. ఎర్రగోధుమలు	
28. మక్క గోధుమలు	82/83
29. కుసుమలు	65/66.50
30. నువ్వులు	140/150
31. ఇలాతివలుకు చిన్నవి	96/105
32. ఇలాతి పప్పు పెద్దది	130/135
33. ఆముదాలు	73/74
34. పత్తి గింజలు	38/45
35. నూనె	23.50
36. పెద్ద కందిపప్పు	122/125
37. చిన్న కందిపప్పు	115/118
38. పెసరపప్పు	90/92
39. శనగపప్పు	115/118
40. సీన శనగపప్పు	79/84
41. మినప్పప్పు	96.00
42. లంక పప్పు	
43. ధనియాలు	182/190
44. ఇలాతికాయ.	

వెండి మార్కెట్

హైదరాబాద్, జూన్ 23: సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాదు, పోస్ట్ నంబరు 42080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 244—00
2. వెండి 10 గ్రాములు రు. 2—50

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, జూన్ 23:

వెండి కిలోగ్రాం	రు. 254.00
వెండి చిల్లరధర (10 గ్రాములు)	రు. 2.57

వేరుశెనగ మూట

మద్రాసు: గిడ్డంగివద్ద చిల్లరగా

(100 కిలోగ్రాములు) రేకి	రు. 230.00
వేరుశెనగ పిండి (72 కిలోగ్రాముల బస్తా)	రు. 33.75
ఆముదం (100 కిలో గ్రాం)	
తిరువత్తూరు	రు. 149.00
వేరుశెనగ కాయలు 80 కిలోగ్రాం	
బోల్డ్ మసీరియర్ కోడై పట్నాటి	రు. 97.00
కొబ్బరినూనె (16.5 కిలోగ్రాం)	
క్విలన్ యం. యస్.	రు. 49.00
ఆలోన్	రు. 48.00
రాజా	రు. 48.00

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, జూన్ 22: అక్టోబరు నాయిదా ధరలు నేడు ఇలా వున్నవి:

పారంభం ధర	31.20
ముగింపు ధర	31.15

కేంద్ర ఉక్కు, గనులమంత్రి డాక్టరు శ్రీ నీలం సంజీవరెడ్డి కర్నూలుకు వచ్చిన సందర్భంలో పురపాలక సంఘం అధ్యక్షుడు, పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య స్వాగతమిస్తున్న సందర్భంలో తీసిన చిత్రం.

క్రీడారంగం

వింబుల్డన్ సింగిల్స్ పోటీలు:

మిశ్రా, ముఖర్జీల గెలుపు: లాల్, రాల్‌స్టన్‌ల ఓటమి

లండన్, జూన్ 22: వేడిక్కుడ ప్రారంభమైన వింబుల్డన్ లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో హైదరాబాద్ ఆటగాడు శ్రీ ఎస్. పి. మిశ్రా, భారత యువఆటగాడు శ్రీ జయదీప్‌ముఖర్జీ మొదటి రౌండ్ పోటీలలో నెగ్గి రెండవరౌండ్‌లో ప్రవేశించగా మరొక భారత ఆటగాడు ప్రేమ్‌జిత్‌లాల్, అమెరికా మేటి ఆటగాళ్ళలో ద్వితీయుడైన డి. రాల్‌స్టన్ ఓడిపోయారు.

శ్రీ ప్రేమ్‌జిత్ లాల్‌ను, స్పెయిన్ మేటి ఆటగాడు సంటానాపై జరిగిన మ్యాచీలో ప్రేక్షకుల కర్షణ పొందింది. 100 నిమిషాలపేపు సాగితే ఈ మ్యాచీలో సంటానా 6-2, 2-6, 6-3, 7-5 మ్యాచీలో గెలుపొందారు.

బ్రిటిష్ డేవిస్‌కప్ టీమ్ మాజీ నాయకుడు, మేటి టెన్నిస్ పోటీదారుని నిరమించే ఆలోచనలు చేస్తున్న వ్యక్తియైన శ్రీ ఏ. జె. పికార్డ్ (29) రాల్‌స్టన్ (బదర సీడెడ్ ఆటగాడు-అమెరికన్)ను ఓడించడం నేటి మ్యాచీ లన్నింటిలో ఆత్యాశ్చర్యం కలిగించింది.

ఎడమచేతితో ఆడే బ్రిటిష్ డేవిడ్ కర్ ఆటగాడు అర్. బ్రైల్‌ను ముఖర్జీ ఓడించడం (4-6, 6-2, 6-3, 3-6, 6-4) కూడా ప్రేక్షకులకు విస్మయం కలిగించింది.

హైదరాబాద్ ఆటగాడు ఎస్. పి. మిశ్రా తొలిసారి వింబుల్డన్ పోటీలలో పాల్గొంటూ అమెరికా ఆటగాడు ఇ. పిసిని 6-2, 6-4, 6-4 మ్యాచీలతో ఓడించారు.

మిగిలిన మ్యాచీలలో ముఖ్యమైన వాటి ఫలితాలిని:

(మొదట పేర్కొన్నవారు గెలుపొందినట్లు):

పి. ఆర్. మోరిస్ (దక్షిణ ఛాంపియన్, అమెరికన్ వయసు 23 సంవత్సరాలు): టి. రాన్ (దక్షిణాఫ్రికా) 6-2, 6-1, 6-3.

హెలిటన్ (ఆస్ట్రేలియా): లోబోలి (ఇటలీ) 6-1, 6-2, 6-0.

స్మిత్ (ఆస్ట్రేలియా): న్యూకాంబే 8-6, 7-5, 6-3.

పటాంబిలి (ఇటలీ): జాన్సే (ఆస్ట్రేలియా) 6-3, 4-6, 9-7, 7-5.

ఎమర్సన్ (ఆస్ట్రేలియా): జెర్ (అమెరికా) 6-3, 6-1, 6-0.

లెజిన్ (రష్యా): ఫాక్స్ 6-3, 6-2, 6-2.

ఎడ్రిజ్ సెంచరీ! ఇంగ్లండు ఆధిక్యత

లార్డ్స్, జూన్ 23:— ఆస్ట్రేలియా—ఇంగ్లండు రెండవటెస్ట్ క్రికెట్‌పోటీలో వాల్గనర్‌జు ఆట ముగిసే సరికి స్కోరు ఇలా వుంది:

ఆస్ట్రేలియా: మొదటి ఇన్నింగ్స్—176.

ఇంగ్లండు: మొదటి ఇన్నింగ్స్—246. [ఎడ్రిజ్—120, సార్పే—35; కారిగ్ నాలుగు, మెక్కెన్జీ, హాక్ వెరబూడు వికెట్లు సమ్పవరిచారు.]

ఆకాశవాణి

[తెలుగు వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

గురువారం, జూన్ 25

హైదరాబాద్ - ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6-30 సుప్రభాతం 6-45 భక్తి సంధ్య 6-55 మాక్షిముక్తావళి 7-15 సంగీతం 7-30 లలిత సంగీతం 7-45 సంగీతశిక్షణ 8-15 విజయవాడ వలె 9-00 వాతావరణ సూచన.

మ. 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 స్త్రీలకు (ఉర్దూ) 1-30 లలిత సంగీతం 1-40 హిం. వా. 2-00 బి వలె 2-10 ఉ. వా. 2-20 బి వలె.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 ప్రముఖులతో 6-20 ఉర్దూలో కార్యక్రమం 7-15 నగరవాసులకు 7-30 బి వలె 7-45 రాగం, తానం, పల్లవి 8-30 ఢిల్లీ నుంచి రిలే 8-40 నారాయ సంగీతం 8-45 ఫయాజ్ ఖాన్ 8-55 ఆం. ప్రసంగం 9-15 ఉ. వా. 9-30 ఢిల్లీ నుంచి రిలే 10-00 సం. జ. కార్యక్రమం: ఫయిలిన్ 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

కడప

(265.5 మీటర్లు)

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

సా. 6-00 నుండి రా. 9-30 వరకు

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 ఎ వలె.

(42.02 మీటర్లు)

మ॥ 12-30 ఎ వలె 1-00 టి. ఎల్. ప్రసారాలు 1-30 ఎ వలె 2-00 వాతావరణ సూచన.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 రాష్ట్ర ఏకాదశి 7-45 ఎ వలె 8-45 ఈ మావుపాట: పి. శ్రీనాథ్ 8-50 విరామ సంగీతం 8-55 ఎ వలె 9-15 ఆం. ప్రసంగం 9-25 విరామ సంగీతం 9-30 ఎ వలె 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ 6—30 సుప్రభాతం 6—54 భక్తి రంజని 6—55 మాక్షిముక్తావళి 7—15 ప్రసారకీర్తనలు 7-20 చతురంగము 7-30 సర్వస్వతుల వెంకటరావు 8-15 ప్రాంజలి 8-30 క్లారినెట్.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 సర్వస్వతుల వెంకటరావు 1-30 ఫిల్మ్ సంగీతం 1-40 హిం. వా. 2-00 వాతావరణ సూచన.

సా. 6—00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 ప్రముఖులతో 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 రాష్ట్ర ఏకాదశి 7-45 రాగం, తానం, పల్లవి 8-30 ఢిల్లీ నుంచి రిలే 8-40 గానమధు 8-55 ఆం. ప్రసంగం 9-15 ఆం. కార్యక్రమం 9-25 లలిత సంగీతం 9-30 ఢిల్లీ నుండి రిలే 10-00 సంగీత రూపకములనుండి 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 నేటి కార్యక్రమ వివరణ 6-55 అరుణోదయం 7-00 తుదిస్వాదలగల్ 7-15 త. వా. 7-30 జె. రామయ్య: వయోలిన్ 8-00 మధురగీతం.

మ॥ 1-00 మహిళామండలి 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణ సూచన, 2-00 త. వా.

సా॥ 5-30 టి కె. రామస్వామి 6-00 విరామ సంగీతం 6-05 ప్రాంతీయ శ్రోతలకు 6-15 శ్రోతల కురిపించాలి 6-20 (గ్రామస్థులకు తమిళం) 7-00 శ్రోతల నిర్ణయం 7-15 త. వా. 7-30 (పసలగం (తమిళం) 7-40 పాడిపంటలు 7-50 నాటిక (తమిళం) 8-05 గీత మంజరి 8-30 రేడియో వార్తావళి 8-40 నాట్యసంగీతం 8-45 అంగ్లమున కార్యక్రమం 9-00 ఏ. భాగ 9-30 సంగీతామృతం 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6 45 ఎ వలె 7-15 సంగీత మంజరి 7-30 ఎ వలె.

(211.3, 41.90 మీటర్లు)

మ॥ 12 00 కార్మికుల కార్యక్రమము 12-30 ప్రసారసమాప్తి 1-00 టి. వి. రత్నం 1-40 గీతమంజరి.

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వలె 6-20 వాతావరణ సూచన 6-30 కార్యక్రమ వివరణ (తమిళం) 6 35 జె. రామయ్య: వయోలిన్ 7-15 వీణ, క్లారినెట్ 7-30 వి. భాగ 7-45 రాగం, తానం, పల్లవి 8-30 శ్రోతల కోరికపాటలు 8-55 ఆం. కార్యక్రమం 9-15 ఆంగ్ల ప్రసంగం 9-30 ఢిల్లీ నుంచి రిలే 10-00 ఎ వలె 10-35 ప్రసారసమాప్తి, జనగణమన.

మద్రాసు వార్తలు

బర్మా కాందిశీకులకు మద్రాసులో ఏర్పాట్లు

మద్రాస్, జూన్ 22: బర్మా నుండి వచ్చే కాందిశీకులకు సౌకర్యాలు చూచే విషయమై త్రీ యుం. సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతన పది మంది సభ్యులతో ఒక అనధికార సంఘం ఏర్పడింది. అందులో 100 మంది నుండి కాందిశీకులు తరలివస్తే అనుకూలిస్తామన్నారు.

సింహళ భారతీయుల సమస్యలు

మద్రాస్, జూన్ 22: సింహళ భారతీయుల సమస్యలను చర్చించే నిమిత్తము భారత సింహళ ప్రధాన మంత్రులు కలుసుకో వచ్చని మీరి వ్యవహారాల సహాయ మంత్రి శ్రీమతి లక్ష్మీయన్ నాయర్ చెప్పారు.

కైరాన్ రాజకీయాల నుండి తప్పుకోవాలి

మద్రాస్, జూన్ 22: "నిజానికి స్వస్థముగా ఉంది. అందులో మనిషిపాసి మారేదు కాదు చేసింది ఏమీ లేదు. రాజకీయాలనుండి సన్యసించడము మినహా శ్రీ కైరాన్‌కు మార్గాంతరము ఏమీ లేదు" అని దాను కమిషన్‌ని విచారిస్తూ అభిప్రాయ పడుగగా శ్రీ సి. రాజగోపాలాచారి చెప్పారు.

ముఖ్యమంత్రుల సమావేశానికి మద్రాస్ ప్రతినిధులు

మద్రాస్, జూన్ 22: పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్, ఆహార మంత్రి శ్రీ యస్. ఎస్. ఎస్. మద్రాడియార్ సివిల్ సప్లయిస్ కమిషనర్ శ్రీ ఎస్. ఆర్. కైరాన్ ఆహార కార్యదర్శి ఎస్. విశ్వనాథన్ మద్రాస్ తరఫున ముఖ్యమంత్రుల సమావేశములో పాల్గొంటారు.

పంచాయతీ యూనియన్‌ల సమావేశం వాయిదా

మద్రాస్, జూన్ 22: జూన్ 30వ ముఖ్యమంత్రి ప్రారంభించవలసిన పంచాయతీ యూనియనుల సమావేశము వాయిదా పడినట్లు పంచాయతీ యూనియన్ల అధ్యక్షుడు శ్రీ కె. దాదారాం తెలియజేస్తున్నారు.

వైద్య కళాశాలలకు అభ్యర్థుల ఎన్నిక

మద్రాస్, జూన్ 22: వైద్య కళాశాలలకు అభ్యర్థులను ఎన్నిక చేయుటకు నిన్న మీనాక్షి మీనాక్షి అభ్యర్థులను ఇంటర్వ్యూ చేయుట ప్రారంభించింది. రోజు రోజుకు అభ్యర్థులు ఇంటర్వ్యూ చేయబడుతున్నారు. ఉత్తర ఆంధ్ర నుండి అభ్యర్థులు ఇంటర్వ్యూ గత వారము పూర్తి అయింది. ఎన్నికైన అభ్యర్థుల జాబితా ఆగస్టు నెలలో తెలియవచ్చు.

బొగ్గు వాగనులకు అగ్ని ప్రమాదం

మద్రాస్, జూన్ 22: కొరుక్కుపేట స్టేషనలో నేటి ఉదయం రెండు బొగ్గు వాగనులకు అగ్ని ప్రమాదము సంభవించింది. వార్త అందగానే అగ్నిమాపక యంత్రాలు వెళ్లి మంటలను ఆర్పివేశారు.

చిత్తూరు జిల్లా గ్రామంలో ఇద్దరిహత్య

హైదరాబాద్, జూన్ 22: చిత్తూరు జిల్లా కుప్పం పోలీసు స్టేషన్ అధికార ప్రాంతములోని ఒక గ్రామంలో గత శనివారము నాడో అయిదుగురుచేరి ఇద్దరిని మహాప్రస్థానము చేసినట్లు నేడు ఇక్కడ అందిన వర్తమానము ద్వారా తెలిసింది. దీర్ఘకాలముగా ఉంటున్న శత్రుత్వమే ఇందుకు కారణముగా భావించబడుతున్నది. నేరము చేసిన తరువాత హంతకులు పరారీ అయ్యారు. పోలీసు దర్యాప్తు జరుగుతోంది.

బెల్‌గ్రేడ్‌కు సంజీవయ్య రాక

బెల్‌గ్రేడ్, జూన్ 22: యుగోస్లావ్ ప్రభుత్వ ఆహ్వానంపై మూడురోజుల పర్యటనార్థం భారత కార్మిక, ఉద్యోగశాఖల మంత్రి శ్రీ డి. సంజీవయ్య విమానంలో నేడిక్కడకు వచ్చారు.

శ్రీ సంజీవయ్య యుగోస్లావియాలోని ఉద్యోగ, కార్మిక విషయాలు, సాంఘికభద్రత మున్నగు విషయాలపై యుగోస్లావ్ ఉన్నతాధికారులతో చర్చిస్తారు.

యుగోస్లావియాలో ఉన్న సమయంలో ఆయన క్రోటియా రాజధానియైన జాగ్రెబ్‌కు కూడా వెళ్లనున్నారు.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

టెండరు నోటీసు

సన్ 1374 ఫసలీకి (అనగా 1-7-64 నుండి 30-6-1965 వరకు గలకాలమునకు) టి. టి. డి గ్రామములు కావలసిన ప్రేంటింగు సేవర్లతోపాటు టి. టి. డి దేవస్థానమునకు అవసరమైన స్టేషనరీ సామగ్రి వస్త్రాలకి సీలు వేసిన టెండర్లను దూపాడి కేటులో 6-7-64 తేదీ మ॥ 3 గంటలకు లేక అంతకుముందు గానే, యీ క్రింది సంతకముదారు ఆఫీసులకు చేరునట్లు పంప కోరబడుచున్నది.

టెండరు ఫారములు మరియు షరతులు కావలసినవారు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, టి.టి. దేవస్థానములు, తిరుపతివారికి, వారి ఖరీదు క్రింద రు. 2/-ఎం. ఓ ద్వారా లేక క్రాస్డ్ పోస్టల్ ఆర్డరుద్వారా చెల్లించిపంపవచ్చును.

టి. టి. డి. ఆఫీసు, తిరుపతి 16-6-64 — బి. నరసింగరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

"కార్నాలు సుజనక్కబ్బు అధ్యర్యాన జరిగిన క్యారమ్సు పోటీలో గెలుపొందిన వారి దర్బారులో తీసిన చిత్రం: ఎడమనుండి కుడికి (శీయుతులు టి. మహదేవరావు (మున్సిపల్ కౌన్సిలరు) ఎన్. సి. లక్ష్మయ్య (శివానాక్కబ్ అధ్యక్షుడు; మున్సిపల్ కౌన్సిలరు) పాలాది రామయ్య (మున్సిపల్ ఛైర్మన్) కె. తుక్కోజీరావు; కె. విఠల్‌రావు (మున్సిపల్ కౌన్సిలరు.)

పి. వి. శేషారెడ్డి, మహమలూరు పంచాయితీ అధ్యక్షుడు, ఆత్మకూరు.



ఒట్టమూరి రామిరెడ్డి రాజవోలు పంచాయితీ అధ్యక్షుడు, ఆత్మకూరు.



ఎలా రామలింగారెడ్డి మినగల్లు పంచాయితీ అధ్యక్షుడు, ఆత్మకూరు.

పంజాబ్ శాసన సభ్యులతో స్వరణ్ సింగ్ చర్చ ఏర్పాటు

కైరాన్ కుటుంబీకుల అక్రమ ఆస్తి జప్తుకు పట్టుపట్టిన అభ్యర్థన. శాస్త్రి, కామరాజ్‌ల కృషి ప్రశంస

న్యూఢిల్లీ, జూన్ 23: పంజాబ్ లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా అధికులకు అంగీకారయోగ్యుడైన వ్యక్తి యెవ్వరో తెలుసుకొనే సందర్భంలో పార్టీ సభ్యులతో సంభాషణలు జరిపే నిమిత్తం కాంగ్రెస్ అధ్యక్షవర్గం చండీఘడ్‌కు శ్రీ స్వరణ్ సింగ్‌ను పంపుతున్నట్లు అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్ నేటరాత్రి యిక్కడ తెలియజేశారు.

శ్రీ స్వరణ్ సింగ్ ఈ రాత్రికాని రేపు ఉదయంకాని పంజాబ్ రాజధానికి బయలుదేరి వెడతారు.

ఈ రాత్రే ప్రధాని శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రితో అరగంటసేపు సంభాషించిన మీదట శ్రీ కామరాజ్ విలేకరులతో మాట్లాడుతూ నాయకత్వానికి పోటీకి సంబంధించి వదంతులకు కేంద్ర పారిశ్రామిక మంత్రి రంగంలో లేరు వివరించారు.

కామరాజ్, శాస్త్రి న్యాయవాదులు నమయంలో స్వరణ్ సింగ్, కృష్ణమాచారి అన్నటనే వున్నారు.

శ్రీ స్వరణ్ సింగ్ మంగళవారం సాయంకాలం కేంద్రపాలిత తిరిగివచ్చి స్వీయాభిప్రాయాలను కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి తెలియజేస్తారనికూడా శ్రీ కామరాజ్ అన్నారు.

రేపటికన్నా రాజీనామా కార్యభారం ముగిసిపోతే జూన్ 24, 25 26 తేదీలలో యిచ్చటజరిగే ముఖ్యమంత్రులసభకు హాజరై ఉండేందుకు చండీఘడ్ వెళ్ళి కృషి కొనసాగిస్తానన్నారు.

అధికులకు అంగీకారయోగ్యుడైన నాయకుడ్ని ఎన్నుకోవటంలో నిర్ణయం కాగానే పంజాబ్ శాసనసభ్యుల పార్టీ సమావేశమై నాయకుడ్ని ఎన్నుకోవడానికి కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ఒకేదేశ నిర్ణయిస్తుందని వివరించారు.

నేడు శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీ వి. కె. కృష్ణమేనన్, భక్త దర్శన్ శర్మ (పంజాబ్ ఎడేష్ కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు) కాంగ్రెస్ అధ్యక్షుని కలుసుకొన్నారు. అంతకంటే శ్రీ శర్మ పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్ఠానవర్గం చెప్పుగల నిర్ణయాన్ని రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ్యులు తాము సమర్థిస్తారని శ్రీ కామరాజ్‌కు తాము సమర్పించి చేశామన్నారు.

పంజాబ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సభ్యులు కొందరుకూడా శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని కలుసుకొన్నారు.



సర్దార్ స్వరణ్ సింగ్

అన్ని పదవులనుంచి రాజీనామా

శాసనసభ్యుల అభ్యర్థన

న్యూఢిల్లీ, జూన్ 22: పంజాబ్ లెజిస్లేచర్ కాంగ్రెస్ సభ్యుల బృందాలు 60 మంది శ్రీ బ్రిజ్‌భూషణ్ అధ్యక్షతనలో నేడిక్కడ సమావేశమై శ్రీ కైరాన్‌పై శీఘ్రమే తగు చర్య తీసుకొనడానికి భారత ప్రధానిని వేళయినంగమ త్రిని అభినందించారు.

శ్రీ కైరాన్, వారి కమిషన్ ఖాతాలకు గురి అయిన ఇతరులు తామెని కైరాన్ పదవులనుంచి వెంటనే రాజీనామా యివ్వాలని వారు కోరారు.

కాంగ్రెస్ అధిష్ఠానవర్గంతో తాము సంపూర్ణంగా సహకరిస్తామని అభయమిచ్చారు కూడా.

పంజాబ్ విధానసభ ప్రతిపక్షనాయకుడు శ్రీ గురునాన్ సింగ్ చండీఘడ్‌లో ఒక ప్రకటనచేస్తూ కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ నాయకుడుగా ఎవరు ఎన్నుకోబడినప్పటికీ దాస్ కమిషన్ నివేదిక వ్యాఖ్యానను పాటించక తప్పదన్నారు.

అధ్యక్షపాలన

కమ్యూనిస్టేతర ప్రతిపక్ష యునైటెడ్ ఫ్రంట్ నాయకులు శ్రీ దేవీలాల్, ఆరా సింగ్ మరి మగ్గురు జలంధర్‌లో ఒక ప్రకటనచేస్తూ రాష్ట్రంలో అధ్యక్షపాలన సాగించాలన్నారు. ఇందుకు కేంద్రం ఒకవేళ అంగీకరించకపోతే అఖిలపక్ష ప్రభుత్వాన్ని నిర్మాణం చేయవలెనన్నారు.

దాస్‌కమిషన్ తమ నివేదికలో రిపై న్యాయస్థానంలో విచారణ జరపాలన్నారు.

రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ వ్యతిరేకత

భారత కమ్యూనిస్టుపార్టీ పంజాబ్ రాష్ట్ర సమితి రాష్ట్రంలో అధ్యక్షపాలన ప్రవేశపెట్టాలనే ప్రతిపాదనను వ్యతిరేకించింది. దాస్ కమిషన్ తప్పనిసరి న్యాయస్థానాల శాసనసభ్యుల రాజీనామా యివ్వాలని కోరింది. వారిని, అధికారులను న్యాయస్థానంలో విచారించాలన్నది.

దర్బారా, రణబీర్‌ల ప్రమాణస్వీకారం

నేడు చండీఘడ్‌లో దర్బారాసింగ్, రణబీర్‌సింగ్, మరి ఇద్దరు అధికారప్రమాణస్వీకారం చేశారు. పంజాబ్ గవర్నర్ డా. పీ. వీ. చెరియన్ వారిచే ప్రమాణం చేయించారు. వీరుభయులూ కైరాన్ మంత్రివర్గంలోకూడా వున్నారు.

ఆస్తుల జప్తు

అమృతసర్, జూన్ 23: పంజాబ్ శాసనసభ్యుడు నాయక్ కాంట్రాక్టర్ బ్రదర్స్ ఎడ్వర్డ్, రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి దేశీయాంగమంత్రి శ్రీ నందాను విడిగా సమీప బెంగ్రామంలో శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ కుమారుల, బంధువుల ఆస్తులను జప్తుచేయవలసి దని కోరారు.

అకాలీ నాయకులు తారాసింగ్ ఫతేసింగ్‌లు కైరాన్‌పైన, ఆయన కుటుంబ సభ్యులపైన ఎటువంటి న్యాయశాస్త్రపరిత్యాగ చర్యలు తీసుకోవలసిరాదు.

దాస్ కమిషన్ నివేదికను ప్రముఖ న్యాయశాస్త్రి శ్రీ శాస్త్రి, శ్రీ జస్టిస్ కపూర్ సూచిన సూచనలపై సంప్రదించి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ సలహాతో తగు నిర్ణయం తీసుకుంటారు.

కాంటిశీకుల అంగీకారం

తిరిగి తమపనికి వెళ్లడానికి

విజయవాడ, జూన్ 22: పశ్చిమ బెంగాల్‌కు వెళ్లిపోతామని బెదిరిస్తూ, గత నాలుగు రోజులుగా మాచెర్ల రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారంపై తిష్ఠవేసుకొనివున్న తూర్పు పాకిస్థాన్ కాంటిశీకుల తమ పనులకు తిరిగి వెళ్లడానికి తుదకు అంగీకరించారు.

176 కుటుంబాలకు చెందిన ఈ 730 మంది కాంటిశీకులను నాగార్జునసాగర్ డాంకాల్వ ఎడమవైపు గట్టున మూసి అక్విడక్టు ప్రాంతానికి గత శనివారం మోటారు లారీలలో తీసుకపోవడమైనది.

ఈ కాంటిశీకులు నాల్గుజిల్లాలలోకగల్పాలు జిల్లాలో శ్రీశైలం ప్రాంతం సమీపంలోను, గుంటూరు, నల్గొండ జిల్లాలలో నాగార్జునసాగర్ ప్రాంతంలోను, అదిలాబాద్ జిల్లాలోను స్థిరపడిపోయేటట్లు చూడాలని ప్రభుత్వము తలపెట్టినదని తెలుస్తున్నది.

బెల్లంపల్లిలో యీ వరకే కొన్ని కాంటిశీకుటుంబాలవారు పని చేసేను వారు. అటవీ ప్రాంతాన్ని సాగుజేసి తినేటట్లు చేస్తున్నారు.

తొలివార్త

విజయవాడ, జూన్ 21: నాగార్జునసాగర్ వద్ద, ఆ చుట్టుపట్ల ప్రాంతాలలోనూ పని చేస్తున్న సుమారు 330 మంది తూర్పు పాకిస్థాన్ కాంటిశీకులు కలకత్తా తిరిగి వెళ్లిపోవాలనే ఉద్దేశ్యంతో గురువారం సాయంత్రం మాచర్ల రైల్వేస్టేషనుకు చేరుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వీరికి కాలువల త్రవ్వకంలోనూ, రహదారులలోనూ పనులు కల్పించటమేకాక లోక్కి రూపంలో కూడా కొంత సహాయం చేసింది. ఎనుక చేయవలసిన పొలాలలో వనితనరుపాయాలు స్థైరం కల్పించింది.

ఈ కాంటిశీకులలో అధికులు భూములు వ్యవసాయదారులుగా స్థిరపడాలని కోరుతున్నారనీ, తాము స్వయంగా వ్యవసాయదారులు అయి ఉండటంచేత తమకు సారవంతమైన మాగాణి భూములు ఇప్పించవలసి దని ప్రభుత్వాన్ని అర్థించారనీ తెలస్తోంది. తమకు కల్పించబడిన పనుల వారికి సంతృప్తి ఇవ్వలేక పోయాయనీ, దేనికి తీవ్రతకు వారు లబ్బుకోలేక పోయారనీ, వారిపిల్లలకు పొదుగుల వసతులుకూడా తెలియకుండింది.

ప్రస్తుతం విజయవాడలో మకాం చేస్తున్న తూర్పు విభాగం పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ పాటాపాటిని గుంటూరు వారు. విజయవాడలో ప్రత్యేక విధులను నిర్వహిస్తున్న గుంటూరు పోలీసు సిబ్బందిని తిరిగి వెళ్లిపోవడానికి చెందిన రెండు లారీలు, వెంటనే మాచర్ల వెళ్ళి, కాంటిశీకులు రైలుబళ్ళపిడానని, రోడ్డుమార్గానైనా కలకత్తాకు, లేక తిరిగి తరలించేటట్లు వెళ్ళకుండా నిరోధించారు. మాచర్ల పట్టణంలో 144 సెక్షను అమలు చేయబడింది. కాంటిశీకులను నిరోధించగా నవ్వుచెప్పి, తిరిగి పనులకు వెళ్లేందుకు ఇష్టపడు ప్రయత్నం జరుగుతోంది.

రెండు, మూడు నెలలలో, వ్యవసాయానికి భూములు ఇచే పక్షంలో తిరిగి పనులలో చేరడానికి కాంటిశీకులు ఇష్టపడుతున్నారని కూడా మరి కొత్తగా అందిన వార్తలు తెలుపుతున్నాయి.

రాజుకు ఇతరులను గుర్తించే తెలివి

చండీఘడ్, జూన్ 23: ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజుకు తన కుటుంబంలోని వారిని గుర్తించ గల తెలివి వచ్చింది.

శ్రీ రాజు స్పృహలో ఉన్నారని, పరిసరాలలో ఆసక్తి చూపుతున్నారని, ఆరోగ్య పరిస్థితి సంతృప్తికరంగా అభివృద్ధి చూపుతున్నదని వైద్యులు ప్రకటించారు.

శ్రీ ప్రతాపసింగ్ కైరాన్ గత రాత్రి శ్రీ రాజును చూచి వచ్చారు.

విక్రమ్ జయంతి పెద్ద నూనెటాంకరు

బొంబాయి, జూన్ 23: జపానులో జయంతి షిప్పింగ్ కంపెనీ వారి కోసం నిర్మించబడిన "విక్రమ్ జయంతి" అనే 54350 టన్నుల పెద్ద నూనె టాంకరు ఆ కంపెనీ యజమానులకు అందజేయబడినట్లు ఇక్కడికి చేరిన వార్తలను బట్టి తెలుస్తున్నది. దీనితో మన ఈ కంపెనీ నౌకలు 21 అయినాయి.

అమెరికాలో మనూభాయ్‌షా

వాణిజ్య సమస్యలపై అధికారులతో మంతనాలు

వాషింగ్టన్, జూన్ 22: భారత వాణిజ్య మంత్రి శ్రీ మనుభాయ్‌షా నేడు అమెరికా అధికారులతో వాణిజ్య సమస్యలను బట్టి గూర్చి మంతనాలు మొదలు పెట్టారు. ఈ మంతనాలు రెండు రోజులపాటు సాగుతాయి.

శ్రీ షా ఇప్పటికి గత రాత్రి వచ్చారు. నేటి ఉదయం శ్రీ ఫిలిప్ టాల్‌బట్‌ను కలుసుకున్నారు. ఆ తర్వాత అమెరికా ఆర్థిక వ్యవహారాల అసిస్టెంటు కార్యదర్శి శ్రీ గ్రిఫిత్ జాన్‌సన్‌తో విందు ఆరగించారు.

ఇవ్వాళ శ్రీ జార్జి బాల్‌ను, వ్యవసాయ మంత్రి అర్విల్ ఫ్రీమాన్‌ను కలుసుకుంటారు.

రేపు శ్రీ షా శ్రీ హెల్టన్‌ను కలుసుకోవచ్చు.

వాషింగ్టన్‌లో టర్కీ ప్రధాని

న్యూయార్కు, జూన్ 22: సైప్రస్ సమస్యపై అమెరికా అధ్యక్షునితో మంతనాలు జరపడానికి గారు టర్కీప్రధాని ఇస్మెట్ ఇనోను వాషింగ్టన్ చేరుకున్నారు.

ఈ పరాంతంలోగా గ్రీక్ ప్రధాని శ్రీ పాపాండ్రూతో గూడా శ్రీ జాన్‌సన్ మంతనాలు జరుపుతారు.

నీటి సరఫరా పథకము నిమిత్తము అవకాపర్తి పురపాలక సంఘం, ప్రభుత్వము మండి రు. 1,07,000 లు అప్పు కోరింది.

సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ నదీసమీపంగా ఇటీలం కోపెన్‌హాగన్ వెళ్ళినప్పుడు, డెన్మార్క్ ప్రధాని శ్రీ జెన్స్‌ఓటో క్రాగ్‌కు అతిథులుగా ఉన్నారు. తమ ఇంట్లో బసచేసిన శ్రీ కృశ్చేవ్ దంపతులకు, శ్రీ క్రాగ్ కూతురు, కొడుకు "గుడ్‌నైట్" చెబుతున్నదృశ్యం. —యు. పి. ఐ.]

గయానా పరిష్కారానికి ట్రినిడాడ్ ప్రధాని పథకం

స్వాతంత్ర్యపు తేదీని వెంటనే ప్రకటించాలని సమితి ప్రత్యేక సంఘంలో తీర్మానం

జార్జి టౌన్, జూన్ 23: బ్రిటిష్ గయానాలో ప్రస్తుతి నెల్లోల పరిస్థితిని తొలగించేందుకు ట్రినిడాడ్ ప్రధాని డాక్టర్ ఎరిక్ విలియమ్స్ ఒక పథకాన్ని తయారు చేశారని తెలిసింది.

ప్రధాని చెడ్డీజగన్ ప్రతికూల పక్షాల నాయకులు ఫోర్బెస్ బర్నహామ్, పీటర్ దాగూయార్ ఆ పథకాన్ని పరిశీలిస్తున్నారట.

గయానాకు సాంతంత్ర్యం ఇవ్వేతేదీని నిర్ణయించాలని ప్రకటించవలెనని బ్రిటన్‌ను కోరుతూ భారత్, మరి పదిదేశాలూ సమితి వలన వ్యవహారాల ప్రత్యేక సంఘం ముందు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాయి.

గయానా దౌర్జన్యవాదులు నిన్న ఒక భారీ తీరు స్ట్రైకు, అమెకుమార్లనూ కాల్చి చంపివేశారు.

ట్రినిడాడ్ ప్రధాని తమ పథకాన్ని గయానా నాయకులకు పంపుతూ వ్రాసిన లేఖలో వారుముగ్గురూ దేశ సమస్యలపట్ల సహిస్తున్న వైఖరిని నిశితంగా విమర్శించారట. తమ పథకాన్ని సమితి ప్రధాన కార్యదర్శి థాంట్‌కీ, బ్రిటిష్ ప్రభుత్వానికీ, జమైకా ప్రధాని సర్ అలెగ్జాండర్ బస్తామాంతేకీ, బార్బడోస్ ప్రధాని ఎరోల్ బర్రోకూడా పంపినట్లు ఆయన తెలియజేశారు.

ఇంతకీ ఆ పథకం ఏమిటో తెలియలేదు. కాని దామాషా ప్రాతినిధ్యం ప్రాతిపదికపై ఎన్నికలవల్ల సమస్య పరిష్కారంకాదని డాక్టర్ విలియమ్స్ అభిప్రాయ పడినట్లు తెలిసింది.

డాక్టర్ విలియమ్స్ కామన్వెల్త్ ప్రధానుల సమావేశానికి లండన్‌వెళ్లేలోగా గయానా సమస్యనుగురించి మిగతా పశ్చిమ ఇండియా దీవుల ప్రధానులతో చర్చించ ప్రయత్నిస్తున్నారు. అంతేగాక బ్రిటిష్ ప్రతికూల పక్షం తాత్కాలిక నాయకుడు స్టీఫెన్ మహాజన్‌ను ఇక్కడికి పరిస్థితిని వివరించేందుకు పంపుతున్నారు కూడాను. డాక్టర్ విలియమ్స్ పథకంపై గయానా నాయకులు తెలపగా ఖచ్చితమైన వివరాలు తెలియలేదు.

స్వాతంత్ర్యం జన్మహక్కు

సమితి ప్రత్యేక సంఘంలో భారత్

ప్రభుత్వలిజేశాలు ప్రతిపాదించిన తీర్మానం, స్వాతంత్ర్యం బ్రిటిష్ గయానాప్రజల జన్మహక్కులని ఉద్ఘాటిస్తున్నది.

ఏలుబడి సాగిస్తున్నదేశం (బ్రిటన్) స్వాతంత్ర్యాన్ని ఇవ్వటానికి జాప్యం చేస్తుండటమే అక్కడి పరిదుర్భరస్థితికి ప్రధాన కారణమనే అభిప్రాయాన్నికూడా ఆ తీర్మానం వెల్లడించింది.

గయానా నాయకులూ, ప్రజలూ, జాతి వర్ణ వైరాలు, వైషమ్యాలు విస్మరించి సామరస్యంతో స్వాతంత్ర్య సంపాదనకు కృషి చేయాలని, పరిపాలిస్తున్నదేశం రాజకీయ ఖైదీలందరినీ బేషరతుగా విడిచిపెట్టి, పరిస్థితిని చక్కదిద్దవలసే ఏపనీ చేయకుండ ఉండాలనీ కూడా ఆ తీర్మానం కోరుతున్నది.

బ్రిటిష్ గయానా ముగ్గురు సభ్యులతో కూడిన ఒక సమ్యగ్ధ్యాన సంఘాన్ని పంపుతనీ, సమితి సభ్యప్రతినిధుల, ప్రత్యేక సంఘమూ గయానా గురించేసిన తీర్మానాలు అమలుజరిగేటందుకు వలసిన చర్యలను ఆ సమ్యగ్ధ్యాన సంఘం తీసుకోవాలనికూడా ఈ తీర్మానం సూచించింది.

ఈ తీర్మానానికి ప్రతిపాదకులుగా చేసిన మిగతా దేశాలు ఎథియోపియా, ఇరాన్, బల్గేరియా, మడగాస్కర్, మాలి, సిరియా, రొమేనియా, సిరియా, టునీసియా, టాంగనీకా-జాంజిబార్ సమైక్య రిపబ్లిక్కు, యుగోస్లావియా.

భారత పాకిస్తాన్‌ల మధ్య శాంతి సద్భావాలు

శాస్త్రి హామీ: భుట్టో సందేశానికి జవాబు

న్యూఢిల్లీ, జూన్ 22: భారత పాకిస్తాన్‌ల మధ్య శాంతి సద్భావాల స్థాపనకు తాను నిరంతర కృషి జరపగలనని, శక్తివంచన లేకుండా పని చేస్తానని ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి వివరం చేశారు.

పాక్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో పంపిన అభినందన సందేశానికి ప్రత్యుత్తరంపంపుతూ అందులో ఆయన ఇంకా ఇట్లా అన్నారు: "మీరు పంపిన అభినందనలకు కృతజ్ఞుణ్ణి. మన ఉభయ దేశాలు శాంతి సద్భావాలతో మనగల్గడం మీద ఈ రెండు దేశాల శ్రేయస్సు ఆధారపడి వుంది.

దేశాల మధ్యనాలకు తావు లేని పరిస్థితి ఏర్పడ వలసి వుంది. ఇందుకోసం మనం కృషి చెయ్యాలి. మీరు మాతో ఈ కృషిలో సహకరిస్తానని హామీ ఇచ్చారు. అందుకు మేము సంతోషిస్తున్నాము."



కర్తవ్య నిర్వహణలో ధైర్యసాహసాలు చూపినందుకు పోలీసు ఎతకం పడసిన హైదరాబాదు పోలీసు కానిస్టేబుల్ శ్రీ మహమ్మద్ జాఫర్.



పోలీసు పతకాన్ని పొందిన ఉత్తరప్రదేశ్ ఇటావా జిల్లాలో పారపోలీసుశాఖలో పని చేస్తున్న పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ వీరేంద్ర సింగ్ పవారీ.

ధరల దృష్ట్యా ఆహార పరిస్థితి

ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చ

న్యూఢిల్లీ, జూన్ 22: ఆహారసమస్యపై ముఖ్యమంత్రుల సమావేశం బుధవారంనాడు యిక్కడ ప్రారంభం కానున్న సందర్భంలో రాత్రి ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి గృహం వద్ద ఉన్నత స్థాయిలో సుదీర్ఘ చర్చలు జరిగాయి.

రెండుగంటలు పైగా జరిగిన యీ చర్చల్లో, ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, దేవీయాంగమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, పరిశ్రమలమంత్రి శ్రీ స్వరణ్ సింగ్, వ్యవసాయసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అశోకమెహతా ప్రభృతులు పాల్గొన్నారు.

పరిస్థితిపై చర్చ

ముఖ్యమంత్రుల సమావేశం, ముఖ్యంగా ధరలను దృష్టిలో పెట్టుకొని ఆహారపరిస్థితిని వ్యవహరించటానికి తీసుకొనవలసిన చర్యలను చర్చిస్తుంది. వ్యవసాయోత్పత్తిని పెంపొందించటానికి తీసుకొనవలసిన చర్యలను, మత్స్య పరిశ్రమ, కోళ్ల పెంపకము, పశుగణాభివృద్ధికి సంబంధించిన పాంద్ర వ్యవసాయ కార్యక్రమాలను గూడా యీ సమావేశం చర్చిస్తుంది.

ఈ సంవత్సరం మార్కెట్‌కు వచ్చిన ఆహార ధాన్యాలు, గతసంవత్సరంకంటె 20 శాతం తక్కువని తెలియవచ్చింది.

ఇంకా యీ సమావేశం, టోకు ఆహార ధాన్యాల వ్యాపారానికి లైసెన్సులు మండలాల మధ్య నిర్బంధాలు, ఏర్పాటు, చౌకదుకాణాలు, పంపకపు విధానాలపై తాత్కాలిక అంశాలపైగూడా చర్చ జరుపుతుందని తెలుస్తున్నది.

40 ఇళ్లు దగ్ధం: 200 మందికి దెబ్బ

తిరువరూపల్లి, జూన్ 22: ఇక్కడికి సమీపంలో ఉన్న మిలగుపరై అనే చోట 40 ఇళ్లు నిన్న అగ్ని ప్రమాదానికి లోనై దగ్ధమైపోయినాయి. రెండు వందల మంది నిరాశ్రయులైనారు. జిల్లా కలెక్టరు కుటుంబం 1 కి 40 రూపాయల చొప్పున విరాళం మంజూరు చేశారు.

భారత్ మొట్టమొదటిసారిగా ట్రాంబేలో నిర్మిస్తున్న మెథనాల్ ఫ్యాక్టరీకి అమెరికా 78 లక్షం డాలర్లు (రు 3.7 కోట్లు) బుణం ఇస్తానంటే; ఈ ఒప్పందంపై జూన్ 19 వ తేదీన న్యూఢిల్లీలో సంతకాలు జరిగాయి. ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి శ్రీ పి. గోవిందన్‌నాయర్ (కుడివైపున ఉన్నవారు), అమెరికా దౌత్యకార్యాలయ వ్యవహర్త శ్రీ జోసెఫ్ ఎన్. గ్రీన్ సంతకాలు చేస్తున్న సమయంలో తీసిన చిత్రం.

రాజధాని వార్తలు

పంచాయతీ సమితుల అధ్యక్షుల ఎన్నిక

హైదరాబాద్, జూన్ 22: కోదాడు పంచాయతీ సమితికి శ్రీ కె. జితేంద్రరెడ్డి అధ్యక్షుడుగాను, శ్రీ జి. అప్పయ్య ఉపాధ్యక్షులుగాను ఎన్నికైనారు.

కామారెడ్డి పంచాయతీ సమితికి శ్రీ రాజారెడ్డి ఏకగ్రీవముగా అధ్యక్షుడుగాను శ్రీ రాజేశ్వరరావు ఉపాధ్యక్షులుగాను ఏకగ్రీవముగా ఎన్నికైనారు.

దిన్‌పరి పంచాయతీ సమితికి శ్రీ మాని కేశ్వరరావు అధ్యక్షులుగా ఎన్నికైనారు. శ్రీ బోంరావును ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు.

కృష్ణానదిలో నీటిమట్టం

కృష్ణానదిలో నీటిమట్టం నిన్నటినుండి బాగా పెరుగుతున్నది. నిన్న సాయంకాలానికి విజయవాడవద్ద ఆనకట్టపై 5 అడుగుల 2 అంగుళాల ఎత్తునవున్న నీటిమట్టము నేటి మధ్యాహ్నానికి 7.5 అడుగులు ఉన్నది.

రాజధాని వార్తలు

హైదరాబాద్, జూన్ 22: గవర్నరు శ్రీ పట్టంతాణుపిళ్లై, శ్రీ పాన్నమ్మ తానుపిళ్లై నాలుగు రోజుల పాటు స్వర్గాష్టము కేరళకువెళ్ళి ఇవాళ సాయంత్రము తిరిగివస్తారు.

* * *

ఆంధ్రప్రదేశ్ స్వర్ణకారుల పురోభివృద్ధి సంఘం సభ్యుల వదపీ కాలము 1963 మే 8 నుండి రెండు సంవత్సరాలుగా నిర్ణయించారు.

* * *

కర్నూలు, ప్రభుత్వ ట్రయినింగ్ కళాశాలలో బి. ఇ. డి. శిక్షణకు దరఖాస్తులు పంపుకునే వ్యవధిని జూన్ 25 వరకు పొడిగించారు.

* * *

వార్షిక ఇంక్రిమెంట్లు, పని స్వభావాన్ని బట్టి ఉద్యోగానికి పేరు పెట్టడముతో మంచిర్యాలలోని ఎ. సి. సి. కి, కార్మికులకు మధ్య ఏర్పడిన తగాదాను పరిష్కారము నిమిత్తము హైదరాబాద్‌లోని ట్రిబ్యునల్‌కు పంపారు.

బ్రహ్మపుత్ర వరదలు

అస్సాంలో చాలా గ్రామాలకు నష్టం

గౌహతి, జూన్ 22: బ్రహ్మపుత్రా నది అస్సాములో అనేకచోట్ల గట్లు త్రెంచుకొని గ్రామాలపై బడినట్లు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా జోర్హాట్, గోలాఘాట్, ఉత్తర కామరూప్‌లలో చాలా నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది.

నదిలో నీటిమట్టం చాలాచోట్ల అపాయపు గుర్తును మీరిపోయింది. ఈ పట్టణం వద్ద 160 అడుగులవద్దవున్న అపాయపు గుర్తుకు ఇంచుమించు ఒకఅడుగు పైకిరూకీరుపుంది. ఒక వారంరోజులుగా ప్రవాహం నానాటికి హెచ్చుతూవచ్చింది.

జోర్హాట్‌లో 8 గ్రామాలు 30 చదరపు మైళ్ల ప్రాంతంలోగల పైరులూ నీట మునిగిపోయాయి. ప్రజలనూ, పశువులనూ సురక్షిత ప్రదేశాలకు చేర్చారు.

గోలాఘాట్‌లో 7 గ్రామాలు, ముఖ్యపట్టణాలు జలమయమై పోయాయి. ప్రైంధ్ర పంతెనలు కొట్టుకుపోయాయి.

ఉత్తర కామరూప్‌లో బ్రహ్మపుత్ర ఉపనదులైన వాగ్లాదియా, పుతిమారీ, బరాలీ, నోవా పొంగి ప్రవహిస్తున్నాయి. పరిసరాలలోని పలుగ్రామాలు నీట మునిగాయి. రాకపోకల మార్గాలకు ఆటంకాలు ఏర్పడినాయి.

ENGINEERING DEGREES & DIPLOMAS

క్రింద కనిపించిన కోర్సులు — క్రమంగా క్లాసులలో గాని, పోస్టల్ ట్యూషన్ ద్వారా గాని — చదువుటకు దరఖాస్తులు కోరబడుతున్నవి:

1. ఎ.ఎం.ఐ ఇ. (ఇండియా) పరీక్ష కోర్సు — బి.ఇ. డిగ్రీకి సమానము, బి.ఎస్‌సి. వారికి షార్ట్ కోర్సు గలదు.
2. ఆటో మొబైల్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సు.
3. ఎల్ సిఇ/ఎల్ ఎంఇ/ఎల్ ఇఇ - ఫెయిలైన విద్యార్థులకు ట్యుటోరియల్ క్లాసులు & ఉద్యోగము చేయుచు చదువుకొనువారికి పార్టు టైమ్ క్లాసులు గలవు.
4. ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సు — ప్రభుత్వముచే గుర్తింపబడినది. అన్ని కోర్సులకు ప్రవేశ అర్హతలు XI స్టాండర్డ్/ఎస్.ఎస్.ఎల్.సి — ఫెయిలైన విద్యార్థులు పై కనపరచిన ఐటం 2 కు ప్రవేశం గలదు.

ప్రాస్పెక్టస్ మరియు దరఖాస్తు ఫారమునకు రు. 1/- మనియార్డరు పంపండి:
The Principal, MADRAS COLLEGE OF ENGINEERING,
97, Swami Naicken Street, Madras-2.
సి. జి. బిందుమాధవరావు, బి.ఎస్‌సి., బి.ఇ., ఎ.ఎం.ఐ ఇ.(ఇండియా), ప్రిన్సిపాల్.

ఇంటిలోని ఈగలను చంపుతుంది

డి-ఫ్లై (DI-FLY)

తయారుచేయువారు:
భారత్ పల్వరైసింగ్ మిల్స్ (ప్రై) లిమిటెడ్.
తయారింపు బొంబాయి-28. ఎక్స్‌పోర్ట్ హౌస్ మద్రాసు-19.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ
సెంట్రల్ స్కూల్, మద్రాసు
(ఐ. ఐ. టి. పి. ఓ. మద్రాసు-36)

భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వశాఖవారి కేంద్ర పాఠశాలా ప్రణాళికక్రింద, "ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మద్రాసు-36" ఆవరణలో 1964 జూలై 20 వ తేదీనుండి బాలురకు, బాలికలకు ఒక పాఠశాల ప్రారంభమగును అరంభమున పాఠశాల 6 నుండి 9 వరకు మాత్రమే తరగతులను కలిగియుండును. ఇంగ్లీషు మీడియంలో బోధన గదువబడును. హిందీ రెండవ భాషగాను. సంస్కృతము మూడవ భాషగాను యుండును. రెండు లేక మూడవ భాషగా ప్రాంతీయ భాషను తీసుకొనగోరు విద్యార్థులు అందుకుగను ఇర్పుమను తమ తల్లిదండ్రులు భరింపుమనట్లయిన యెడల తీసుకొనవచ్చును. తగినంతమంది విద్యార్థులు కోరినయెడల ప్రాంతీయ భాషను బోధించుటకు ఏర్పాట్లు చేయబడును. దరఖాస్తు ఫారములో 2 వ మరియు 3 వ భాషగా మీరు ఏ భాషను ఎన్నుకొందురో దానిని స్పష్టముగా యుదహరించవలెను.

తరగతులలోనికి ప్రవేశము, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీయొక్క స్టాఫ్ మెంబర్లు, బదిలీలు చేయబడే కేంద్ర ప్రభుత్వోద్యోగులు—డిపెన్సులోను, ఆల్ యిండియా సర్వీసులలోను, మరియు కేంద్ర ప్రభుత్వమునుండి దనమునుపొందే యితర స్వయంపాలక సంస్థలలోను, పనిచేయు ఉద్యోగులు మొదలగువారి పిల్లలకు మాత్రమే పరిమితము.

8 వ తరగతివరకును, బోధనాచేతనము ఏమియు వసూలు చేయబడదు. 9 వ తరగతిలో చేర్చుకొనబడిన విద్యార్థులు, 12 వెలలకును, వెల 1కి రూ. 6/- చొప్పున బోధనాచేతనమును చెల్లించవలసియుండును. 6 నుండి 9 తరగతుల విద్యార్థులందరు, "విద్యార్థుల నిధి" కి వెల 1 కి 2 రూపాలు వసూలు చేయబడుదురు. ప్రవేశ రుసుము రూ. 3 లు వసూలు చేయ

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ జ్యేష్ఠ శు॥ పూర్ణిమ బుధవారం

1964 సం॥ జూన్ 24 బుధవారం

బు॥ పూర్ణిమ (పూర్ణి) జ్యేష్ఠ వ॥ 10-2; వర్జ్యం రా॥ 7-3 ల 8 51 కు.

శు॥ పూర్ణిమ జూన్ 25 గురువారం

గు॥ పూర్ణిమ ఉ॥ 6-38; మూల వ॥ 1-5; వర్జ్యం వ॥ 11-17 ల 1-5 కు; వర్జ్యం రా॥ 11-50 ల 1-37 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవరి యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
వరాయణము పరమధర్మవథముల కెలన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ జ్యేష్ఠ శు॥ పూర్ణిమ బుధవారం

టోకియో సభ

మలేసియాపై ఇండోనీసియా దీటుగా కత్తిదూసింది. గెరిల్లాలను ఉపసంహరించడానికి ఒప్పుకున్నట్లే ఒప్పుకుని, అదే సమస్యపై టోకియో మంతనాలను భగ్నంచేసింది. ఈ మంతనాలు ఈ విధంగా భగ్నం కావడం, వెంటనే ఇండోనీసియా విదేశాంగమంత్రి తమకు మలేసియాపై ధ్వంజం ఎత్తేందుకు సర్వ స్వాతంత్ర్యాలు ఇందుకట్ల లభించినవని ప్రకటించడం చూడగా ఆగ్నేయ ఆసియాలో శాంతికోసంగాని, మలేసియా సమస్య పరిష్కారంకోసంగాని ఇండోనీసియా నాయకులు టోకియోలో అధినేతల సభకు వెళ్లలేదని, మలేసియాపై తమ గెరిల్లాలను పెద్దఎత్తున ఉసిగొల్పడానికి సాకుకోసం మాత్రమే ఈ మంతనాలలో పాల్గొన్నారని తోచవస్తున్నది.

ఇప్పుడు మలేసియా తాలూకు బోర్నియో ప్రాంతంమీద ఇల్లా ఇండోనీసియా విరుచుకు పడడం వల్ల, ఆ గ్నేయ ఆసియాలో శాంతికి తీరని భంగం వాటిల్లుతున్నది. డాక్టర్ సుకర్నో ప్రభృతుల ఈ విధానంలో విదేశాలమీద యుద్ధం చేయాలనే కోరిక మాట ఎట్లా వున్నప్పటికీ అంతరంగికంగా ఇండోనీసియాలో ప్రజల దృష్టిల్లుతున్న ఆర్థిక సంక్షోభంనుంచి ప్రజల మనస్సును మళ్లించడానికి ప్రయత్నం జరుగుతున్నట్లు సూచన ఎక్కువగా కన్పిస్తుంది. లేకపోతే, ఇంటి గుమ్మందాకా వచ్చిన పరిష్కార మార్గాన్ని ఎవరూ కాలదన్నుకోరు. ఈ విధానం ఎంతవరకు ఇండోనీసియా సుస్థిరత్వానికి దారి తీస్తుందన్నది ప్రధాన సమస్య.

మలేసియాలో భాగంగా వున్న బోర్నియోప్రాంతం ఏ సందర్భంలోను ఇండోనీసియా వశంకాదు. ఇందులో మలేసియాకు బ్రిటన్, న్యూజిలెండ్, ఆస్ట్రేలియా మొదలైన రాజ్యాల అండవున్నది. ఇది వట్టి అండ మాత్రమేకాదు. సైనికబలంతో, ఇతర సహాయంతో కూడినఅండ. ఇట్టి బలాన్ని ఏ ఆసరాచూసి ఇండోనీసియా ఎదుర్కొంటున్నదో వేరే చెప్పనవసరం లేదు. అయితే ఇండోనీసియా పెనుకవున్న బలం అనుమానాస్పదమైంది. పైగా ఇండోనీసియాకే చేటుతెచ్చిపెట్టడానికి సమర్థమైనది. కాబట్టి ఈ వ్యవహారంలో ఇండోనీసియా చొచ్చత్యంతోగాక నామరస్య భావంతో వ్యవహరించగల్గడంలోవున్న సౌలభ్యం, రాజకీయ నైపుణ్యం ఇరుకోణ బుద్ధితోగాక విశాలబుద్ధితో వుండేదు; బలంచేత మలేసియాను వంచడం అసాధ్యమైన సంగతిని తెలిసొయినప్పుడు అనవసరమైన చిల్లర ఘర్షణలు లేవదీంకన్నా, సౌమ్య ధోరణిన తగాదాను పరిష్కారం చేసుకొనడం యోగ్యమైన మార్గంగా కన్పిస్తుంది. ఆ మార్గాన్ని ఇండోనీసియా అనుసరిస్తుందో లేక ఆగ్నేయా సియాలో చిచ్చు ముట్టగుందో చూడ వలసివున్నది. ఇందులో ఒక మార్గం సుఖప్రదమైనది; రెండోది భయంకరమైనది. ఇరుగిం ప్రదర్శించి ఇండోనీసియా సౌమ్య మార్గాన్ని అనుసరిస్తుందని ఆశిద్దాము.

కైరాన్ వ్యవహారం

కైరాన్ వ్యవహారంపై దాస్ కమిషను నివేదిక వెలువడింది. శ్రీ కైరాన్ దోషి అని ఈ నివేదిక తీర్పు ఇచ్చింది. ముఖ్యంగా ఎనిమిది ప్రధానమైన ఆరోపణలు ఆయనమీద రుజువు అయినట్లు ఇది పేర్కొన్నది. ఆ తర్వాత కైరాన్ ఎంబాబులో అధికారంనుంచి తొలగడమే గాక, దాస్ కమిషన్ తీర్పుకు తాము బద్ధులైనట్లు ప్రకటించారు. ఇదేవిధంగా ఆయన పంజాబు రాజకీయాలనుంచి కూడా వైతొలగవచ్చునని ఆశించడంలో తప్పులేదు. స్వలాభంకోసం అధికారి దుర్వినియోగంవల్ల ప్రజాజీవితం ఎంత కలుషితం అయిందో గలదో దాస్‌సంఘం నివేదికను బట్టి గ్రహించవచ్చు. అయితే దానిని హతాళితం చెయ్యడానికి గాని, పంజాబులో సవ్యమైన రాజకీయ నాయకత్వాన్ని ఏర్పాటు చేయడానికి గాని కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం చేస్తున్న పని చాలా మందకొడిగా సాగుతున్నది. ఇంతవరకు ఈ కేంద్ర నాయకత్వం పంజాబు రాజకీయ సమస్యలను స్థానిక నాయకత్వాన్ని గురించి ఒక్క నిర్ణయానికి రాలేకపోతున్నది. ఎక్కడ కల్మషం వుందో అక్కడ తగిన చికిత్సత్వరితగతిని జరిపించవలసి వుంటుంది. ఈ కల్మషం పంజాబులో ఇప్పుడు ఏర్పడిందికాదు. ఇది ఏర్పడినట్లు తెలియడంకూడా ఇదేమీ కొత్తకాదు. కాబట్టి ఇంతవరకు ఈ వ్యవహారంలో జరిగిన జాప్యాన్ని ఇంకా కొనసాగనివ్వడం చూస్తే కాంగ్రెస్ అగ్రనాయకత్వం కొంత తికమకస్థితిలో వున్నట్లు వ్యక్తం అవుతుంది.

దాస్ కమిషన్ నివేదికలో పంజాబ్ విషయమై తెలిపిన అంశాలు దేశం అంతటికీ కనువిప్పు కావాలి. ఇటువంటి పనులు ఆ ఒక్క రాష్ట్రంలో నేగాక ఇతర రాష్ట్రాలలో కూడా సాగుతూ వుండవచ్చు. అధికారం రుచి మరిగిన వారు ఎటువంటి అవినీతిపనులకైనా తెగబడవచ్చు. అధికారమే అవినీతికి అలవాలం; ఎక్కువ అధికారం ఎక్కువ అవినీతికి దారి తీస్తుంది అనే సూక్తిని మరువకూడదు. ఇట్టి అవినీతిని అరికట్టనిచోటులో మన ప్రజాస్వామ్యమే వృథా అయిపోతుంది. కనుక అప్రమత్తత ఎంతైనా అవసరం.

శిఖరారోహణ

చండీఘడ్, జూన్ 22: పంజాబ్‌లోని హిమాలయ ప్రాంత శిఖరమైన దేవతిబాను పంజాబ్ పర్వతారోహణ కేంద్రపు సిబ్బంది బృందం 18 వ తేదీన అరోహించినట్లు అధికారవర్గాలు అందినవి. బృందంలోని ఎనిమిది మందిలోను నలుగురు స్త్రీలు. శిఖరం ఎత్తు 19,687 అడుగులు. నందాదేవి శిఖరారోహణకు వెళ్లిన బృందంలో నలుగురు పురుషులు, పెర్సాదాసోర్సు 20 ఉద్యోగం శిఖరాగ్రం చేరినట్లు సమాచారం వచ్చింది. శిఖరం ఎత్తు 25,645 అడుగులు.

వారం రోజుల పాటు పౌరులను అత్యంత భయభ్రాంతులుగా చేసిన

విజయవాడ దహనకాండ

విజయవాడ కృష్ణలంకలో జూన్ 9 న అగ్నిహోత్రుడికి అంకురార్పణ జరిగింది. పదవ తేదీన అది ప్రజ్వరిల్లింది.. అగ్నికి వాయువు తోడయింది. ఫలితం కృష్ణలంక బూడిదరాసులైంది.

మరునాడు పిలోకపేట. ఇంకొకనాడు ఇంకొకపేట. వేరొకనాడు వేరొకపేట. అవిధంగా రోజు కొక పేటగా, పూటకొక ప్రక్కగా ప్రజ్వరిల్లిన అగ్ని విజయవాడలో కొంత భాగాన్ని భస్మీపటలం చేసింది.

మంటలు! మంటలు! ఏమూల చూచినా మంటలే! అవి గృహాలను దహించే మంటలే కాదు, హృదయాలను మండించే జ్వాలలు. అరని జ్వాలలు. ఇవి కావాలని చేసిన దుండగుల చర్యలే నన్నారు.

ఎవరు ఈ దుండగీడులు? ఈ గృహదహనాలకు కారకులయిన భస్మాసురు లెవరు? ఏ రక్షణ వాదం ఈ అగ్నిని వెదజల్లింది? ఎవరూ చెప్పలేకపోయినారు. కమ్యూనిస్టులని కొందరు అంటారు. కమ్యూనిస్టులలో అతివాదులని మరికొందరు అంటారు. మరెవరో తెర వెనుక ఉండి కథ నడిపిస్తున్నారని ఇంకొందరంటారు. అసలు పాత్ర ఎవరివైయివారంగంలోకి దిగింది రవుడీలే నని మాత్రం అంతా అంటారు.

దిన్న దొంగతనాల, హత్యలఘువాలు, మూడు ముక్కలాటలో మాసాలు చేసే రౌడీలు ఇంత పరాక్రమానికి పాల్పడతారా, ఏ సీడు ప్రయోజనాన్ని ఆశించి ఈ దహనకాండకు ఉద్యమించారు అనే ప్రశ్నలు పొడగడతాయి. ప్రయత్నపూర్వకంగా పట్టుబడినవారు చెప్పరు; నిలువునా తగిలరికినా చెప్పరు.

"నన్ను పట్టుకొని మీరేం సాధించగలరు? నేను చావడానికి కూడా సిద్ధమే. కాని, ఇంకా వందలమంది ఉన్నారు. వాళ్లు మీ పుర్రె మాడుస్తారు. మాకు డబ్బిచ్చి తగులబెట్టమన్నారు. మేం చేస్తున్నాం. డబ్బు చేదా? అని ఎదురు ప్రశ్నిస్తారు, పట్టుబడినవాళ్లు. ఆ డబ్బు ఇచ్చింది ఎవరో, చెప్పమని కీళ్లు విరగగొట్టినా, మక్కెలు జారతన్నినా వాళ్లు చెప్పరు.

వాళ్ల మాటలనుబట్టి ఒక గుంపు ప్రత్యేకంగా ఇందుకు ఆయత్తమయినట్టు విశదమవుతుంది. వాళ్లు జిల్లా అంతటికీ విస్తరించినట్టు తోస్తుంది.

ఈ గుండాలు ఈ ప్రాస్థం వాళ్లేకారేమో, కాంతిశిలురేమో, లేక వేరొక దేశంవాళ్లు ఉపయోగించుకుంటున్న గూఢచారులేమో, పంచమాంగ దళమేమో అనికూడా కొంత రచ్చకెక్క పోలేదు. కాని, స్థానికంగా పేటలు, పేర్లు తెలిసిన వాళ్లే ఈ దహనక్రియ పూనుకొన్నారనేది స్పష్టం.

అసలు ఈ దుండగులు ఎవరో పూర్తి సమాచారం తెలుసుకోవడానికి పట్టుబడిన వారిని పోలీసులు ప్రశ్నించవలసి ఉంటుంది. ఆ కార్యక్రమం ఇంకా పూర్తికానట్టే ఉంది. విద్రోహులు చెప్పబోయే సమాచారమే నిజమైనదయితే కొన్ని ఆశ్చర్యకర సంగతులు బయటపడవచ్చు.

చెప్పి చేశారు

డిటెక్టివ్ నవలలోవలె, క్రైమ్ చిత్రాలలో వలె దుండగులు పొరులను హెచ్చరించారు. ప్రభుత్వాన్ని సవాల్ చేశారు. రేపు ఇన్ని గంటలకు మీ పేటను తగుల బెడతాము అని "వాల్ పోష్టర్లు" అంటించారు. చెట్లకు టీటీలు కట్టారు. పేట పెద్దలకు సాన్ చేశారు. దీనితో వీరు సామాన్యులు కారని ఒకబ్రహ్మాండ్రా వికతో, గూడుపుఠాణితో అన్ని హంగులూ గల ఒక విధ్వంసక బృందం రంగంలోకి దిగిందని గ్రహించవచ్చు.

"మా పేట తగులబడుతున్నది", వెంటనే రెండవ ఒక పేటనుంచి ఫైర్ స్టేషనుకు ఫోన్ అందేది. అగ్నిమాపక దళం కదిలి హూటాహూటా అక్కడకు వెళ్లేది. అక్కడ తగులబడే ఇల్లు ఒక్కటే కనుపించేది కాదు. అంతలోనే మరొక పేటనుంచి, మంటలు లేచేవి. అగ్నిమాపక దళం వెంటనే వచ్చి మంటలను ఆర్పివేయకుండా వారిని ఒక పేటకు పంపి మరొక పేటకు విచ్చు పెట్టారన్నమాట. అంతేకాదు. అగ్నిమాపక దళం వారి విధ్వంసక చర్యలు విధి నిర్వహణకు అంతరాయం కలిగించడానికికూడా యత్నించారు. కనుక, అగ్ని ప్రియులు ఒకముఠాగా పెద్ద ఎత్తున పనిచేస్తున్నారన్న మాట.

పేటలకు నిప్పు పగలే అంటుకునేది. పగలు ఎవరి పనులలో వారు ఉంటారు. మంటలను వెంటనే అదుపులోకి తేవడం అసాధ్యం. అందరూ కూడారు. రాత్రిళ్లు అయితే ఎవరి ఇంటివద్ద వారు జాగ్రత్తగా ఉంటారు. ఈ సంగతి తెలిసే వారి కార్యక్రమాన్ని పట్టపగలే అమలు పరచారు.

గృహ దహన కాండకు కావలసిన అన్ని ఏర్పాట్లను దుండగీళ్లు ముందే సమాయత్త పరచుకుని సర్వ సాధనానికి తలబడ్డారు. చేతి బాంబులు, జీప్‌లుకూడా వాళ్లకు అందుబాటులో ఉన్నాయంటారు.

మేడలు, మిద్దెలు, పెంకుటిళ్లుగల ప్రాంతాలకు పూరి పాకలు, చిన్నచిన్న గుడిసెలుగల కార్మిక వాడలలో మంటలు చెలరేగడం గమనించవలసిన విషయం.

నంబియారుకు నమస్కారం

ఈ సందర్భంలో— నాలుగు రోజులు గడచిన తరువాత పోలీసు అధికారికి ప్రజలు చేయెత్తి నమస్కరిస్తున్నారు. సెలవుచాలించుకొని కేరళనుంచి వచ్చిన పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ నంబియార్ వెంటనే రంగంలో దిగారు. ప్రజలకు హామీ ఇచ్చారు. స్థాపించిన పౌరపరివితానికి కొంత వూపిరి పోశారు. శ్రీ నంబియార్ అదనపురక్షణాధికార సిబ్బందిని రప్పించారు. బందోబస్తీ పకడ్‌బంద్ చేశారు. స్థానిక పోలీసు అధికారులను సయితం మార్చివేసి కొత్తవారిని నియమించారు. నిజానికి శ్రీ నంబియార్ తన దృష్టిని ఎక్కడ కేంద్రీకరించాలో అక్కడే కేంద్రీకరించారు.

రెండు రోజుల్లో కృష్ణలంక తగులబడనప్పుడని రెండు రోజుల ముందునుంచే స్థానికంగా వదంతులు వ్యాపించాయి. అంతకుముందు జరిగిన కొట్లాటల కారణంగా లంకలో ఉద్రిక్తత చరమస్థాయి నందుకొంది. ప్రజలు భయభ్రాంతులయారు. ఆ సమయంలో పోలీసులు గట్టి చర్యలు ఏమీ గైకొనలేదు. తొమ్మిదవ తేదీ రాత్రి లంకలో ఒక మూల నిప్పు అంటుకొనిన ఆ రాత్రికాని, తెల్లవార్లేకాని పోలీసులు పేర్కొనిన విధంగా ఏమీ ప్రవర్తించలేదు. చివరకు కృష్ణలంక తగులబడి, అది దుండగుల దుశ్చర్య అని ప్రజలంతా అనుకుంటున్నప్పుడుకూడా పోలీసులు కాదన్నారు.

దుండగులు, డాఫర్లు, లోఫర్లు, రవ్వడీలు, దొంగలు ఎవరెవరో, వాళ్ల ఎక్కడెక్కడ ఉంటారో, ఏమేమి చేస్తూ ఉంటారో పోలీసులకు తెలిసి ఉండకపోయి. మట్టు ప్రక్కలగల తోటల్లో, కొండలలో, గుడిసెలలో, హోటళ్లలో, వ్యభిచార గృహాలలో దుండగులు ఉండి ఉండవచ్చునన్న కనీస అనుమానంకూడా వారికి కలుగక పోవడం ఆశ్చర్యం. తరువాత ప్రజలలోతోపాటు పోలీసులుకూడా తమ భయాందోళనను వెలిబుచ్చారు అంటే అంత కంటే విచిత్రం మరొకటి ఉండదు. రకరకాల కేసులతో సంబంధాలకు ఎక్కడ నిప్పు వాటిల్లుతుందో, తమపై సంపాదన ఎక్కడ ఆగిపోతుందో అని మాటీ మాడనట్టు, పట్టీ పట్టనట్టు ప్రవర్తిస్తున్నారని ప్రజలు చెప్పుకున్నారు. సెంట్రల్ పోలీసులు చాలా ఉదాసీనంగా ఉండేవారు. ఎందుకొచ్చిన బాధ అనుకొంటూ కాళ్లీడ్చుకుంటూ నీరసంగా తిరిగేవారు. అంతేకాదు దుండగులుగా, దొంగలుగా, గృహదహన కర్తలుగా అనుమానించి ప్రజలే కొందరిని పట్టి ఇస్తే, ప్రజలు అటు వెళ్లగానే పోలీసులు వాళ్లను ఇటు వదిలిపెట్టేశారు. రిజర్వ్ పోలీసులే రంగంలోకి దిగి ఉండవోతే, నగరంలో శాంతి—భద్రతలు నేలకొని ఉండేవి కావని భావించారు. నంబియార్‌గారు పోలీసు అధికారులతోబాటు స్థానిక పోలీసులనుకూడా మార్చివేస్తే, ప్రజలు మరింత సంతోషించే వారు.

ప్రజల అప్రమత్తర

ఈ సందర్భంలో ప్రజల ధైర్య స్థయిర్యాలు భయభ్రాంతులయిన ప్రజలు ఎవరివోట ఏ మాట వచ్చినా నమ్మడంలో ఆశ్చర్యం లేదు. విచిత్రమైన వదంతులు, కట్టుకథలు, అద్భుత కల్పనలు బహుగా వ్యాప్తి చెందాయి. అయితే, అన్నిటినీ త్రోసిరాజనడానికి వీలులేదు. కొన్నిటిల్లో కల్పనలంటే వాస్తవమే విచిత్రమైనట్లు వదంతులే నిజమయాయి.! నిజం నిప్పులు మండింది!! ప్రజలు నిర్విణ్ణులయారు.

పర్వం విజయవాడను తరువాత రక్షించినదేమో కాని, ముందుగా ఆర్తుల కన్నీటి జడివాన విజయవాడను తడిపి వైచింది. భయకంపిత నేత్రాలలో దివిటీలు వెలిగాయి.

ఎవరి పనులలోవారు అన్నట్టుగా, భయాందోళనలో ప్రజలు తమ ఇంటెడు సామానుబయట వేసుకుంటే, ఆ సామానును చేజిక్కించుకోడానికి దొంగలు— గజదొంగలు, బయలుదేరారు.

ఎక్కడ ఎప్పుడు కొంపలు అగ్నికి ఆహుతి అవుతాయోనని ఆందోళనలో ఒకవైపున సతమతమవుతూంటే, రెండవ వైపున దొంగల బెడద హెచ్చింది. ఈ దొంగలు రకరకాల వేషాలలో వస్తున్నారు. అగ్నిచే అదుపులోకి తెచ్చిన విజయవాడ పౌరులు దొంగల బెడదను తొలగించుకుంటూరావడంలో సందేహంలేదు.

ఈ వారం రోజులలో విజయవాడలో పౌర జీవనం స్తంభించిపోయింది. ఇప్పుడిప్పుడే ప్రజలు కొంత ప్రశాంతంగా పరిపాలనలు కొంటున్నారు. ఈ చైతన్యం ఇప్పట్లో చావదు. దుండగీడులు విజయవాడనుంచి జిల్లా అంతటకూ విస్తరించినట్లు కనపడుతుంది. అయితే, ఇక వారి విధ్వంసక శక్తులు పని చేయలేవు. అవి ప్రజాశక్తి ముందు నిలువలేవు.

ఇక, ఇప్పుడు చేయవలసిన ప్రథమ కర్తవ్యం అగ్ని బాధితులను అన్నివిధాలా ఆదుకోవడం, దుండగీళ్లను నామరూపాలు లేకుండా కటినంగా దండించడం ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రభుత్వంవారు జడుపరదంగా నిర్వహిస్తారని ఆశించవచ్చు.

—పూర్ణచంద్రరావు

పుకార్ల షికార్లు

ఒక వేపున ఒక పేట తగులబడుతూ ఉంటే రెండవ వైపున పుకార్లు షికారు చేశాయి.

ప్రపంచ మన్ననలను సంపాదించిన మహాపురుషుడు

నెహ్రూకు రష్యన్ మేధావుల జోహార్లు

మాస్కో, జూన్ 22: గతవారం ఇక్కడ జరిగిన ఒక ప్రత్యేక సదస్సులో కీ॥ శే॥ శ్రీ నెహ్రూకు శ్రద్ధాంజలి సమర్పించబడినది.

రష్యా శాస్త్ర అకాడమీ తాలూకు ఆసియా ప్రజల సంస్థ ఈ సదస్సును ఏర్పాటు చేసింది. సదస్సులో భారత్‌ను గురించి లభ్యయనం చేసిన ప్రముఖ రష్యన్లు, భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్, భారత రచయిత శ్రీ సునీతికుమార్ చటర్జీ ప్రసంగించారు.

రష్యన్ ఇండోలాజిస్టులు చదివిన పత్రాలలో 'నెహ్రూ, జాతీయ విముక్తి ఉద్యమం', 'పరిత్రకారుడు నెహ్రూ', 'నెహ్రూ సాంఘికాభివృద్ధి', 'నెహ్రూ, భారత ఆర్థికాభ్యుదయం', 'నెహ్రూ, ప్రస్తుత భారత సంస్కృతి' ఉన్నవి. శ్రీ కౌల్ 'నెహ్రూ, భారత విదేశాంగ విధానం'పై మాట్లాడారు.

సదస్సుకు రష్యన్ మేధావులు, రచయితలు ప్రభుతులు లధిక సంఖ్యలో హాజరైనారు. శ్రీ నెహ్రూ స్మృతికి వారంతా ప్రారంభంలో ఒక నిమిషం నేలమునం పాటించారు.

ఈ సదస్సులో నడిచిన వ్యవహారాలను పుస్తక రూపంలో ప్రచురిస్తామని ఆసియా ప్రజల సంస్థ డైరక్టర్ శ్రీ జి. వి. ఘవరోవ్ ఆకాశన ప్రకటించారు.

శ్రీ నెహ్రూ ప్రపంచ ప్రఖ్యాతి నొందిన రాజకీయవేత్త మాత్రమే కాదని ఆయన ప్రపంచం యొక్క మన్ననలను అందుకున్న మహాపురుషుడు కూడా నని శ్రీ ఘవరోవ్ పేర్కొన్నారు. ప్రపంచ రాజ్యాలలో ఆయన భారతకు మంచి స్థానాన్ని తెచ్చిపెట్టారని ఆయన అన్నారు. ప్రజలలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించవలసిన అవసరం కృషిచేశారని ఆయన ఉద్ఘాటించారు.

ఆసియా ప్రజల సంస్థలోని భారతీయ శాఖాధిపతి శ్రీ వి. వి. బాలబుషెవిక్ మాట్లాడుతూ శ్రీ నెహ్రూ శాంతి స్థాపనను, వలస రాజ్యాల దాస్య విముక్తిని కాంక్షించారని అన్నారు. భారత రాయబారి శ్రీ కౌల్ మాట్లాడుతూ చైనాదాడి సృష్టించిన ప్రమాద పరిస్థితిలో కూడా భారత తటస్థ విధానాన్ని గట్టిగా అంటిపెట్టుకుని ఉన్నదని, అందుకు శ్రీ నెహ్రూయే కారకులని తెల్పారు. భారత్ శ్రీ నెహ్రూ చూపిన ఈ మార్గాన్ని తప్పి నడవదని ఆయన హామీ ఇచ్చారు.

క్రిందటి వారం లెనిన్‌గ్రాడ్ పౌరులు శ్రీ నెహ్రూ మరణంపట్ల విచారాన్ని వెలిబుచ్చుతూ సంతాప సభను జరిపారని టాస్ ప్రకటించింది. సభకు శాస్త్ర సంస్థల ప్రతినిధులు, పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు, నటులు తదితరులు, రష్యాలో శిక్షణ పొందుతున్న భారత స్పెషలిస్టులు హాజరైనారని కూడా టాస్ వ్రాసింది.

భారత్‌కు అమెరికా సైనిక తోడ్పాటు పల్లతమవుతుందా

భుట్టో ఆవ్యాటం: పరిస్థితిపై చర్చలు

పాక్ పార్లమెంటులో వాయిదా తీర్మానం

రావ్లిండి, జూన్ 22: భారతదేశానికి "పెద్దపెట్టున దీర్ఘకాలిక ప్రతిపాదికపై" సైనిక సహాయం చేయాలని అమెరికా బిల్లు నిర్ణయించుకోవడంలో, "మన దేశంలో పరిస్థితిని, రాజకీయ, సైనికబాధ్యతను సమీక్షించుకోవలసిన సమయం వచ్చిందని" పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ జుల్ఫీ ఎ. భుట్టో నేటరాత్రి పాకిస్తాన్ జాతీయ శాసనసభలో తెల్పారు.

"కిసాన్ భద్రతకు ముప్పుతెచ్చిపెట్టి భారత-పాక్ వివాదాల పరిష్కారానికి దెబ్బతీసే విధంగా భారతదేశానికి "పెద్దపెట్టున దీర్ఘకాలిక సహాయం" చేయటంపై జరిగిన చర్చకు సమాధానం ఇస్తూ, ఒక ప్రత్యేక పరిస్థితిలో పాకిస్తాన్ తన మిత్రరాజ్యాలకు కొన్ని వాగ్దానాలు చేసిందని శ్రీ భుట్టో అన్నారు. కాని ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయిందనీ, ప్రస్తుత పరిస్థితిలో ఆ వాగ్దానాలకు, బాధ్యతను సమీక్షించుకోక పోతే దేశ ప్రయోజనానికి అపకారం చేసినట్లు అవుతుందని కూడా ఆయన అన్నారు.

"మన మిత్రులను, మన వాగ్దానాలను సర్వాలోకించుకోవలసిన సమయం వచ్చింది. ఈ సందర్భంలో చర్చలు, సంభాషణలు అంతకు మిందాలా" అని శ్రీ భుట్టో చెప్పారు అయితే వెంటనే మళ్లీ సవరిస్తూ "దీని అర్థం మన విధానంలో పెద్దపెట్టున మార్పు వస్తుందని కాదు. మనం బాధ్యతారహితంగా మసలేసుజాలం. మన ప్రజలపట్ల, మన మిత్రులపట్ల మనం నిర్వర్తించవలసిన బాధ్యత ఉంది." అని ఆయన అన్నారు.

పది సంవత్సరాల క్రితం భారతదేశం సరిపెట్టుకున్నట్లు గానే, కాస్త ముందు వెనుకలుగా పాకిస్తాన్‌గూడా భారతదేశానికి అమెరికా సహాయం విషయంలో సరిపెట్టుకోగలదని అమెరికా అధికారి ఒకరు అన్నట్లుగా వెలువడిన ఒక ప్రకటనను ప్రస్తావించి శ్రీ భుట్టో ఇలా అన్నారు: 'ఎలాంటి దుర్భిప్రాయాలు పెట్టుకోవద్దని నేను అమెరికను కోరుతున్నాను. సరిపెట్టుకునే సమస్యే ఉత్పన్నంకాదు."

వాయిదా తీర్మానం

"భారతదేశానికి భారీ ఎత్తున దీర్ఘకాలిక సైనిక సహాయం అందజేయాలని అమెరికా ప్రభుత్వం నిర్ణయించుకొన్నందువల్ల, పరికొంత సైనిక సహాయం కోసం మంతనాలు జరపడానికి భారత ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని సంప్రదించవలసిన్నదన్న ప్రకటన వెలువడిన దువల్ల నిర్మాణ పరిస్థితి" ని చర్చించేందుకు స్వతంత్ర సభ్యుడు శ్రీ హౌదరీ ఫజ్లే ఇలాహీ ప్రతిపాదించిన ఒక వాయిదా తీర్మానానికి పాకిస్తాన్ జాతీయ శాసనసభ అనుమతి వేడుకుంటోంది.

ఈ చర్యకుమూలంగా పాకిస్తాన్ భద్రతకు ముప్పుతెచ్చిపెట్టగల పరిస్థితి నిర్మాణమవుతుందనీ; భారత-పాక్ సత్సంబంధాల పరిష్కారానికి దెబ్బతినిపోయేయనీ, శ్రీ ఫజ్లేఇలాహీ తమ తీర్మానంలో పేర్కొన్నారు.

అయితే ఈ తీర్మానాన్ని అనుమతించడానికి సభ్యులు వెంటనే అంగీకారం తెల్పలేదు. ప్రతిపక్షనాయకుడు శ్రీ యూసఫ్ ఖాన్‌కూడా ప్రతిపక్షసభ్యులు యీ సమస్యపై కూర్చుని చర్చించవలసి వుంటుందని అన్నారు. ఒకరోజులో తీర్మాన ప్రతిపాదనకు అవసరమైన సంఖ్యాబలం లభించకపోయినా అయితే ఆతరువాత అధికారపక్షానికి చెందిన కొద్దిమంది సభ్యులు లేచి విరోధించడంలో గండం తప్పింది.

చర్చకు ఇంకా తేదీ నిర్ణయంకాలేదు.

జర్మనీకి భారత ఎథికిక్ జట్టు

న్యూఢిల్లీ, జూన్ 22: 12 మంది సభ్యులకల భారత ఎథ్లెటిక్ జట్టు మాసాంతం మంగళవారం మధ్య జర్మనీలో పర్యటించేందుకు 62,000 డాలర్లు వరకు అర్థికసహాయం చేసేందుకు అఖిలభారత క్రీడామండలి అంగీకరించింది.

సీ డబ్ల్యూ నిర్మాణానికి కలా పూర్ 5 స్టార్స్ ఎసోసియేషన్‌కు 14,000 రూపాయలను అఖిలభారత క్రీడామండలి మంజూరు చెయ్యడమైంది.

లేఖలు

గృహదహనకాండ

ఆర్యా,

తమ పత్రిక 19 వ తేదీ సంపాదకీయ మిదుగు చూచినాను. అందు 3 వ పేరాలో వ్రాసిన విషయములకు సంబంధించిన దానిలో పి. వి. జి. నంబియార్ పిలిచిన సమావేశమునకు కాంగ్రెసు పక్షమున హాజరైనవారిలో నేను కూడా ఉన్నాను గనుక, ఈ వివరీకరణ చేయవలసి వచ్చినది.

తమ సంపాదకీయములో—

"విజయవాడ నగరమునలోని వివిధ రాజకీయ పక్షాల నాయకులను శ్రీ నంబియార్ సమావేశపరచి నగరంలో ప్రశాంతతను కాపాడాలని ప్రజలకు సమిష్టిగా అందరికీతా విజ్ఞప్తి చేయుండడానికి అవసరమైన ప్రయత్నము చేసినప్పుడు, నాయకులు ఈ విజ్ఞప్తి విషయంలో ఏకాభిప్రాయానికి రాలేక పోయారన్నా—సమిష్టి విజ్ఞప్తి చేయలేక పోయారన్నా—అది ఒక్క విజయవాడకే గాక, అఖిలాంధ్ర ప్రజానీకానికి కూడా సిగ్గుచేటుగానూ, తలవంపులు తెచ్చేదిగానూ ఉన్నదంటే అతిశయోక్తి కాదు" అని వ్రాశారు.

ఇది సరికాదు. శ్రీ నంబియార్ ఆ సమావేశమును మీరు భావించిన ఉద్దేశ్యంతో మాత్రం పిలువలేదు. శ్రీ నంబియార్ జూన్ 15 వ దస్తున ఉద్రిక్త పరిస్థితులను (ప్రజలలో కలిగిన భయమును) తగ్గించుటకు సూచనలు తీసుకొనుటకే మమ్ములను ఆహ్వానించినట్లు మొదట్లోనే స్పష్టం చేశారు. ప్రకటన చేయమని కోరలేదు. దహనకాండ కార్యక్రమాలు జూన్ 10 నుంచి కమ్యూనిస్టుపార్టీలోని ఎడమ కుడి ఎక్పాలలోని విభేదాలవల్ల జరిగినవని ప్రజల నాణే విన్పించినది.

ఈ సందర్భంలో నామపక్షంవారు మొదట 2 కరపత్రాలు ప్రకటించగా వాటికి జవాబుగా కుడిపక్షంవారు ఒక కరపత్రం, దానికి జవాబుగా నామపక్షంవారు ఒక దీర్ఘ కరపత్రం పేర్లతో ప్రకటించి బాహాటంగా పంచిపెట్టారు. విశాలాంధ్ర జనశక్తి పత్రికలు విమర్శించుకొన్నవి. వాటిలో ఒక పక్షం వారిని మరొక పక్షంవారు తీవ్రంగా విమర్శించుకొన్నారు. ఆ కరపత్రాలవల్లనే ఈ దురంతాలు కమ్యూనిస్టులు చేశారని, చేయించారని విశద మవుతున్నది. ప్రభుత్వం పై సమావేశం వాటికి కొందరిని అరెస్టు చేసి నిర్బంధించినది.

ఆ సమావేశంలో జరిగిన చర్చల్లో అతివాద (ఎడమ) పక్ష నాయకుడు ప్రభుత్వం చేసిన అరెస్టులను గురించి ప్రస్తావించగా— శ్రీ నంబియార్ ఆ విషయాలు యిచ్చట చర్చించరా దన్నారు. తర్వాత ఆయన కాంగ్రెసువాదులను విమర్శించగా, మీ ఉభయ పక్షాలు ప్రచురించిన కరపత్రములవల్లనే, పత్రికల వల్లనే, ప్రజలు భయపడ్డారని అవుతున్నారని నేను నివరించి కరపత్రాలు చూపించాను.

అప్పటినుంచి ఒకరు అందరం కలిసి సంయుక్త ప్రకటన చేస్తే బాగుంటుందని సూచించారు. కొంత చర్చ జరిగింది. 'మనలో దుర్మార్గులు ఈ దహనకాండను చేస్తున్నారనే' సంయుక్త విజ్ఞప్తిమీద కమ్యూనిస్టులతో (ఉభయపక్షాలు) పాటు, కాంగ్రెసువారులు కూడా చేరాలని పెట్టితే (ప్రభుత్వ పరిశీలనలో ఉండగా—కొందరు అరెస్టుకాగా) ఇంతవరకు జరిగిన "దహనకాండలకు" కమ్యూనిస్టులకు సంబంధం లేదని కాంగ్రెసువారులు ఇతరులు అంగీకరించినట్లవుతుందనే భావంతో, కాంగ్రెసువాదుల మైన మేము ఇతరులము అంగీకరించలేదు. విడివిడిగా ప్రకటనలు చేయవలసిందనే నిర్ణయమునకు వచ్చినాము.

(

షేక్ అబ్దుల్లా లండన్ ప్రయాణం విరమణ

శాస్త్రి, అయూబ్ ఏకాంతంగా చర్చించుకోవటమే మేలని భావం

శ్రీనగర్, జూన్ 23: ప్రస్తుతం తాము లండన్ వెళ్ళటం అంగ సహాయకారి కాబోదని షేక్ అబ్దుల్లా అన్నారు.

ఇక్కడికి 13 మైళ్ళలో గల గుల్మర్గ్ బాల్‌లో జరిగిన ఒక సభలో ఉపన్యసిస్తూ షేక్ సాహెబ్ ఇట్లా అన్నారు: నేను లండన్ వెళ్ళటానికి అడ్డుకల్గ ఎన్నో జరుగుతాయని ఎంతమంది అనుకున్నారు. కాశ్మీర్ సమస్యకు పరిష్కారాన్ని అక్కడివారు మాటాడకుండా అడ్డుగుంటున్నారు. అటువంటి అపోహలు కలగించటం నాకు ఇష్టం లేదు.

ప్రధానమంత్రి శాస్త్రి, అధ్యక్షుడు అయూబ్ మొన్న మొదటిసారి కలుసుకోబోతున్నారు. అటువంటప్పుడు వారిరువురూ దూరదూరి ప్రయోజనంలేదు. దా జరిగినట్లు అవగాహన చేసుకోవటం చాలా ముఖ్యం. వారు కాశ్మీర్‌నుగురించి మాట్లాడుకొంటారు. అది వారి వ్యక్తిగత రంగం.

వారిద్దరూ కలిసి సమాధానానికి రావటం మంచిది. నా పక్షభారంగం కశ్మీర్. ఇక్కడ నేను ప్రజలతో సమావేశాలు ప్రారంభించి, వారిని సరిదిద్దుతానని నమ్మి వారి.

అయితే కాశ్మీర్‌పై ఏ నిర్ణయమైనా ప్రజలకు సమ్మతమైనదిగా తేలే విధంగా ఎలా జరగగలగుతుంది.

నా లండన్ ప్రయాణంపై ప్రజలు పేరాశలు పెట్టుకొంటూ వుండటం వల్ల నేను అక్కడకు వెళ్ళటంలో ఉపయోగంకంటే హానే ఎక్కువ కలుగుతుందని నాకు అనిపించింది.

విజయవాడలో గృహదహనాలు: పోలీసులదర్యాప్తు దాదాపు పూర్తి

హైదరాబాద్ కార్పొరేషన్

ఎన్నికల ప్రచారం ఉధృతం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 21: ఇంటనగరంలో పౌర ఎన్నికలు దగ్గరపడినందున వివిధ సంస్థలవారి ప్రచారం ఉధృతంగా సాగుతున్నది.

చార్మినార్, గుల్‌జార్, హిమాయత్ నగర్ నియోజకవర్గాలలో నేడు కాంగ్రెసు అభ్యర్థులతరఫున ప్రచారానికి పూర్వరంగం పూర్తి చేశారు.

కాంగ్రెసు అభ్యర్థి శ్రీమతి కముదా నాయక్‌కు ప్రచారం చేస్తూ జరిపిన పూర్వరంగం పెద్దది. ఈ పూర్వరంగంపు అన్ని ప్రాంతాలగుండా పిల్లి బయల్దేరిన నాలుగుగంటలకు కందిస్వామి నందుకు చేరుకున్నది. ఊరేగింపు ముందర పట్టణకాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ విఠల్ నారాయణ, శాసనసభ సభ్యుడు శ్రీ వసుదేవ్ నాయక్, శ్రీమతి సీతా యుద్దిర్ ఎం. పి. మేయరు ప్రభృతులు ఉన్నారు. కాంగ్రెసు నిమ్నాపైన రెండు జతల ఎడ్లను ముందర ఉంచారు.

తర్వాత జరిగిన బహిరంగ సమావేశంలో కేంద్రవాణిజ్యశాఖ ఉపమంత్రి శ్రీ అహ్మద్ మొహియుద్దీన్, శ్రీ వసు దేవ్ నాయక్, శ్రీ ఎన్. సత్యనారాయణ మాట్లాడారు.

విశాఖజిల్లా సమితుల ఎన్నికలు

విశాఖపట్నంనుండి 'ఆంధ్రపత్రిక' విలేకరి ఇలా వ్రాసినారు.

కశింకోట సమితి

కశింకోట పంచాయతి సమితి అధ్యక్షుడుగా శ్రీ ముందపాటి రామచంద్రరాజు తిరిగి ఎన్నికైనారు.

పెందుర్తి సమితి

పెందుర్తి పంచాయతి సమితికి అధ్యక్షులుగా శ్రీ అప్పన సుబ్రహ్మణ్యం ఎన్నికైనారు.

గంట్యాడ సమితి

గంట్యాడ పంచాయతి సమితికి శ్రీ యు. ఎస్ ఎస్ రాజు అధ్యక్షులుగా తిరిగి ఎన్నికైనారు.

కాకినాడనుండి 'ఆంధ్రపత్రిక' విలేకరి క్రింద సమితుల ఎన్నిక ఫలితాలు తెలియజేస్తున్నారు.

పెద్దాపురం సమితి

పెద్దాపురం పంచాయతి సమితికి అధ్యక్షుడుగా శ్రీ పంతం రాజారావు పాటిలేకుండా ఎన్నికైనారు. ఉపాధ్యక్షుడుగా శ్రీ తుమ్మల పల్లి రామకృష్ణమూర్తి ఎన్నికైనారు.

మారేడుమిల్లి సమితి

మారేడుమిల్లి పంచాయతి సమితికి అధ్యక్షుడుగా శ్రీ ముర్జ సన్యాసిరెడ్డి, ఉపాధ్యక్షుడుగా శ్రీ కొర్ర రాజిరెడ్డి ఎన్నికైనారు.

రాజవొమ్మంగి సమితి

రాజవొమ్మంగి సమితికి అధ్యక్షుడుగా శ్రీ వరిశిక వెంకన్నదొర, ఉపాధ్యక్షుడుగా పిడివర్తి జోగారావు ఎన్నికైనారు.

కార్వేటినగరం సమితి

కార్వేటినగరం పంచాయతిసమితికి అధ్యక్షుడుగా శ్రీ ఇ. సి. గోసాలరాజు, ఉపాధ్యక్షుడుగా శ్రీ ఎం. నారాయణరెడ్డి ఎన్నికైనట్లు తెలుస్తున్నది.

ఒకటి రెండురోజులలో నిందితులపేర్లు ప్రకటన: కృష్ణాజిల్లా అంతటా ప్రశాంత పరిస్థితి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) విజయవాడ జూన్ 22:

ఈ పట్టణంలో సంభవించిన దహనకాండ కారణాలను గూర్చి పోలీసుల దర్యాప్తు దాదాపు పూర్తి కావచ్చిందని నేడు అధికార రీత్యా తెలిసింది.

నిందితులను ప్రస్తుం టుంటే ఒకటి లేకపోతే రెండు రోజులలో పూర్తి కాగలదనికూడా తెలుస్తున్నది.

జూన్ 13వ తేదీ నుంచి శుక్రవారం చేసిన పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎన్. కె. కె. నంబియార్, డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ ఎల్. నారాయణస్వామి 25వ తేదీ హైదరాబాదుకు తిరిగి వెళ్ళాలని నిర్ణయించుకున్నారు. ఈ లోగా పోలీసులు జరిపిన దర్యాప్తు ఫలితాలు, నిందితులపేర్లు ప్రకటించ బడవచ్చునని తెలుస్తుంది.

నిన్న ఉదయం మరిని కొత్త సంఘటనలు జరగకుండేందుకు జిల్లాలోను, పట్టణంలోను, పట్టణపు ప్రాంతాలలోను, పరిస్థితి ప్రశాంతంగా ఉన్నదని, శ్రీ నారాయణస్వామి నేడు శుక్రవారం తిరిగి ప్రకటించారు. పోలీసుల సోదాలు, గార్డుల నియామకం కొనసాగుతూనే వుంది. ప్రస్తుతంలో తమకు అప్పగించిన సమాచారం అందలేదు.

పట్టణ అగ్నిప్రమాద బాధితుల సహాయ సంఘం ధర్మకర్తగా వ్యవహరిస్తున్న కృష్ణా శాసనసభ్యత్వ ఉపాధ్యక్షుడు శ్రీ జి. వి. రాజు నేడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, సహాయ కార్యక్రమాల నిమిత్తం రు. 40 వేల వరకూ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

ఈ మొత్తంలో అప్పుడే రు. 10 వేలు నూలు అయిందని, బాధితులకు ఇంతవరకూ రోజుకు 30 బస్తాలు చొప్పున బియ్యం పంచిపెట్టటం జరిగిందని చెప్పారు. తరలో 1 బస్తా 25 వేల వెదురు వాసాలు తాటాకులు పంచిపెడతారని, ప్రజలనుంచి ఉయ్యాల, వస్త్రాలు విరాళాలుగా సేకరిస్తున్నారనీకూడా ఆయన తెలిపారు.

అగ్నిబాధితుల సహాయ సంఘం

విజయవాడ, జూన్ 21:

విజయవాడలో అగ్ని బాధితుల సహాయార్థం మొన్న సిటీ కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర నీటి పారుదల మంత్రి శ్రీ దా. కె. ఎల్. రావు గారి అధ్యక్షతను జరిగిన సమావేశంలో ఈ క్రింది వారు సహాయ కమిటీగా ఎన్నుకోబడినారు: అధ్యక్షులు: శ్రీ బి. యస్. రాజు: ఉపాధ్యక్షులు: శ్రీయుతులు బయన వీరరాఘవరావు, గాంధి లక్ష్మణస్వామి, సచ్చిపులుసు వెంకటసుబ్బారావు, ఎం. నారాయణ భర్త, పుల్లెల శ్రీరామమూర్తి, జి. సేత్రాజు. డా. తెన్నేటి చలపతిరావు, ఎస్. ఎం. ఏ. ఖుద్దూస్, నాల్ల వెంకటేశ్వరరావు, కాకరపర్తి భావనారాయణగారు. ప్రధాన కార్యదర్శి: శ్రీ కె. పూర్ణచంద్రరావు, కార్యదర్శులు: శ్రీయుతులు చింతా సర్వారావు, ఎం. కోటిరత్నం, అనుమాలశెట్టి శ్రీరాములు, కె. హనుమంతయ్య, బయ్యన భీమయ్య. కోశాధికారి: శ్రీ మాజేటి రామమోహనరావు—చర్క సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, పురప్రముఖులు, సభ్యులుగా ఎన్నికైనారు. ఇప్పటికే 5 వేల రూపాయలు వసూలయినవని.

విజయవాడ అగ్నిబాధితుల సహాయ సంఘంవారు ఈ విజ్ఞప్తి చేస్తున్నారు:

మన విజయవాడలో యిటీవల జరిగిన గృహదహనాలవలన నిర్వాసితులు అసాధారణ పరిస్థితియు, ప్రజలలోని భయోత్పాతము, గృహ, వస్తువులకు కలిగిన నష్టము తమ కెల్లరకు తెలిసిన విషయమే.

పట్టణములోని వివిధ ప్రాంతములలో సుమారు 3,000 కుటుంబములవారు నిరాశ్రయులై కట్టు బట్టలు, తిని తిండి, లేక మండు టెండలోను, వాన జల్లులలోను బాధపడుచున్నారు.

ప్రభుత్వమువారు కొంత సహాయము మాత్రమే చేయుచున్నారు. దానితో బాధితులకు పరిపూర్ణ సహాయము కలుగదు. అందువలన మనవంతు కూడ ఇతోధికముగా సహాయము చేయుట మంచిదని యెంచి సిటీ కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యమున 17న శ్రీ కన్నెకా పరమేశ్వరి అన్నసత్ర భవనమందు గౌరవనీయులు కేంద్ర ప్రభుత్వ మంత్రివర్యులైన డాక్టరు కె. ఎల్. రావు గారి అధ్యక్షతను జరిగిన సమావేశములో ఈ కమిటీ రూపొందించబడినది.

అగ్నిబాధితులకు వస్త్రములు, బియ్యం, యిళ్ళ నిర్మాణమునకు కావలసిన సామగ్రి వగైరాలు సహాయము చేయుటయు, ప్రభుత్వమువారు చేయు సహాయ కార్యక్రమములలో సహకరించు ఆశయములతో ఏర్పడిన ఈ కమిటీకి తమ భారీ విరాళము అను యిచ్చి సోదర అగ్నిబాధితులకు సహాయపడ కోరుచున్నాము.

విజయవాడలో 4 దుర్కుల వర్షం

హైదరాబాదు, జూన్ 22: ఈ నెల 10 వ తేదీనుంచి నిద్రలేకుండావున్న విజయవాడ పట్టణ పౌరులు గత రాత్రి కొంచెం నిర్వాకురిపోవటంవల్ల ప్రశాంతంగా నిద్రపోయారు.

నిన్న రాత్రి 8 గంటలకు ప్రారంభించిన వర్షం తెల్లవారుజామున కురుస్తూనేవుంది.

నిన్నటి వారాలు దుర్కుల వర్షం పడింది.

నేడు ఉదయం 10 కూడా ఆకాశం మేఘావృతమై వున్నది. కొద్దిగా ఎండలు ఎడ్డు తూనే వున్నది. పెద్ద వర్షం కురియడంవల్ల ప్రజలు అత్యావశ్యకమైన పనులు తొలగించుకొని చాలావరకు ప్రశాంతంగా వున్నారు.

నేటి ఉదయంనుండీ వర్షం జల్లులు మాత్రమే పరిస్థితి చాలవరకు కన్పిస్తున్నది.

హైదరాబాదులో జరిగిన వివిధరాష్ట్రాల సహకార సంఘాల రిజిస్ట్రార్ల సభాదృశ్యం.

చైనా-భారత్ వివాదంలో కొలంబో రాజ్యాలబాధ్యత

స్థబ్దత తొలగే ప్రయత్నం చెయ్యాలని శ్రీమతి లక్ష్మీమీనన్ సూచన

కొలంబో, జూన్ 22: చైనా-భారత్ సరిహద్దు సమస్య పరిష్కారానికి పూనిక వహించిన కొలంబో రాజ్యాలు ఇప్పుడేర్పడిన స్థబ్దత తొలగించటానికి తగు పరిచర్యను తీసుకోవాలని భారత విదేశాంగ శాఖ సహాయ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడిక్కడ సూచించారు.

పత్రికా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ ఆమె విస్పష్టిక మండలం నుండి తన స్థావరాలను తొలగిస్తున్నట్టు చైనావారు ఇటు వంటి ప్రతిపాదన రాలేదని, సీలోన్ ప్రధాని చైనా తన స్థావరాలను తొలగిస్తే భారత్ చేసినట్లే సంప్రదింపులకు సిద్ధపడుతుందా అని ప్రశ్నించారని కాని ఈ విషయంలో భారత అభిప్రాయం ఏమిటో తీసుకోలేదని చెప్పారు

ఈసారి మళ్ళా చైనా భారత్‌పై దాడి చేస్తుందా అని ప్రశ్నించగా అదేమ సంగతి అక్షరాలా తెలియదని, అయితే ప్రతిచర్యలేవైనా ఆకస్మికంగా దాడిజరపకుండా భారత్ తగు చర్యలన్నిటినీ తీసుకుంటుందని తెలియచేశారు.

కాశ్మీరు సమస్య, భారత-సీలోన్ సమస్య దక్షిణాసియా వర్తమానపరిణామాలకు సంబంధించిన ప్రశ్నలకు సైతం ఆమె జవాబులిచ్చారు.

కాశ్మీరు సమస్య పరిష్కారానికి స్వస్థమైన ప్రతిపాదనేదీ రాలేదని శ్రీమతి లక్ష్మీ మీనన్ తెల్పారు. భారత్ ఎన్నడూకూడ పాకిస్తాన్‌పట్ల శత్రుత్వాన్ని పూనలేదని అందువల్ల పాకిస్తాన్‌పట్ల భారతదౌత్యం సమస్యేలేదని ఆమె చెప్పారు.

తూర్పు పాకిస్తాన్‌నుండి వలసవస్తున్న శరార్థుల విషయమై మాట్లాడుతూ ఆమె భారత్‌లోని సీలోన్ హైకమిషనరు అక్రమంగా వందల్కొద్దీ వారు, తూర్పు పాకిస్తాన్‌లో వారిని క్రూరంగా చూడటంలేదని చైనావారి అత్యాచారాలు జరగటంలేదని చెప్పారని తెల్పారు. అయితే వారికి అర్థికభద్రత ఉన్నట్టు కనబడలేదు. వారలో ఇటువంటివారు కలగటానికి కారణమేమిటో చూడాలని ఆమె అన్నారు.

సీలోన్ భారతీయుల సమస్యపై ఉభయ ప్రధానులు ఏదో వెల లండన్‌లో కలుసుకున్నప్పుడు చర్చలు జరుపుతారు అన్న ప్రశ్నకు జవాబిస్తూ ఈ సమస్య పరిష్కారం సీలోన్ స్థాయిలో జరగాలని ఉభయదేశాలు నిర్ణయించాయని, అయితే తమనిరి పరిస్థితుల వల్ల వారి సమావేశం వెనుకబడిందని ఆమె చెప్పారు.

పెరంబూర్‌లో రైలు పెట్టెల నిర్మాణం

36 కోట్ల రూపాయలు అదా

న్యూఢిల్లీ, జూన్ 22: పెరంబూరులోని ఇంటిగ్రల్ కోచ్‌ఫ్యాక్టరీలో రైలు పెట్టెల నిర్మాణమూలంగా 1955 లగాయతు ఇంతవరకూ 36.12 కోట్ల రూపాయలు ఆదా అయాయి.

1955 లో, ఫాక్టరీ ఇంకా ఏర్పడక ముందు నిగుతి అయిన రైలుపెట్టె ఖరీదు 187 వేల రూపాయలు వుండేది. ఈవారు ఒక పెట్టె నిర్మాణపు ఖర్చు 81 వేల రూపాయలు మాత్రమే. అంటే ఒక్కొక్క పెట్టెపైన లక్ష పైచిలుకు ఆదా అయిందన్నమాట ఈ పరిస్థితం జనవరి ఆఖరువరకూ ఈ ఫ్యాక్టరీలో 3408 పెట్టెలు నిర్మించబడినాయి.

సారవాక్‌లో ఇండొనీసియన్ల దాడి

5 గురు గూర్ఖాల మృతి: మరి 5 గురికి గాయాలు

కుచ్చింగ్, జూన్ 22: సారవాక్‌లో సి ఇండొనీషియన్లు లాపూపూ ప్రాంతంలో గత రాత్రి ఇండొనీషియా గెరిల్లాలు దాడిచేయగా 5 గురు గూర్ఖా సైనికులు మృతిచెందారని, మరి 5 గురు గాయపడ్డారని తెలుస్తుంది.

ఇండొనీషియన్లకు ఎంత నష్టం కలిగిందో తెలియలేదు. కాని వారి దాడిని తెలంగాణ్ణటం అయింది.

ఖమ్మం వైశ్యహాస్టల్ సంఘం సంతాపం

ఖమ్మం, జూన్ 22: స్థానిక వైశ్య హాస్టల్ సంఘంవారు ఇటీవల సమావేశమై ప్రియతమ నాయకుడు, ప్రముఖ ప్రజాస్వామ్య రాజకీయవేత్త, శాంతి పరిరక్షకుడు అనాసక్త భారత ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ నిర్యాణానికి తమ సంతాపమును వెల్లడిస్తూ తీర్మానించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూర్చవలసిందిగా భగవంతుని ప్రార్థించారు. సంతాప తీర్మానములో పర్యాల సుబ్బారావు, లక్ష్మీనారాయణ, కారింగోట్ల రవయ్య, చిరం కృష్ణమూర్తి, ప్రభృతులు 21 మంది సంతకాలు చేశారు.

దాస్ కమిషన్‌కు వెదరింపులు

న్యూఢిల్లీ, జూన్ 22: పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్‌ను పరోక్షణను ఎదుర్కొని తిరుగుబాటు కమిషన్ సభ్యులు శ్రీ జస్టిస్ ఆర్. పి. దాస్ తమ సాక్ష్యాలలో తాము సేకరించే సాక్ష్యాల ఆధారంగా, పరిణామ నిర్ధారణలో కమిషన్ అంశాలనుబట్టి స్థిరమైన సూత్రాలు పాటించి నిజానిజాలు తెలుసుకోవలసిందని కోరుతున్నట్లు వెల్లడించారు. తమనుకోరి ప్రధానం తమ తమ నిర్ణయాలను, అభిప్రాయాలను తెల్పవలసిన్నారు. ఇక అధికారులు తమ బాధ్యతలుబట్టి తీసుకోగల చర్యతో తమకు నిమిత్తం లేదన్నారు.

తమ సంఘం విచారణ జరుపుతున్నప్పుడు చాలా చాలా అర్జీలు, లేఖలు, అక్షరామృత ఉత్తరాలు తమను చేరినవని, లంచంలో కొందరు కమిషన్‌వారు తమ బాధ్యతలను సరిగా నిర్వహించకపోతే రాగల తిరుగుబాటుకు బాధ్యత వహించారని బెదరించారని, అయితే ఇటువంటి బెదరింపులకు తామేమీ లొంగలేదని అన్నారు.

క్రిందటి నవంబర్‌లో రేపిడూంగశాఖ ఉత్తరువుపై భారత మాజీప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్. ఆర్. దాస్‌తో కైరాన్‌పై ఆరోపణలు చేస్తూ మెమొరాండం అందజేయగా నివారణను ప్రాథమికత పడింది.

గత నవంబర్ 23 వ తేదీన దాస్ కమిషన్ మొదటి సమావేశం జరిగింది. మొత్తం 61 సమావేశాలు జరిపి మే 16 న నివారణ పూర్తి చేసింది. ఉభయపక్షాల తరఫున న్యాయవాదులు వాదించారు గూడా.

అమెరికాలో కైరాన్ విద్య

శ్రీ కైరాన్ అమెరికాలోని మిచిగన్, కాలిఫోర్నియా విశ్వవిద్యాయాలలో విద్య నభ్యసించి 34 సంవత్సరాల క్రితం భారతదేశానికి తిరిగివచ్చారు. 1937 ప్రాంతాల భారత రాజకీయాలలో ప్రముఖభూమిక వహించడం ప్రారంభించారు.

కైరాన్ విన్నపము

న్యూఢిల్లీ, జూన్ 22: శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ చేసిన దస్ సంఘం తీర్పులు విన్నవి దానిలో అంగీకరించారు. తమ ఎన్నికలు అయినాక న్యాయపీఠాధిపతులతో సంబంధాలు ఏర్పరచుకొంటున్నట్టు అయన ప్రకటించారు.

"ఈ పని ముందే చేశారు కాదని అనుకుంటున్నాను" అని ఆయన అన్నారు.

పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కైరాన్ ఇంకా ఇలా అన్నారు:

అత్యంత విశ్వసనీయుడైన నేను దాస్ కమిషన్ తీర్పును లక్ష్యపెడుతున్నాను. దీన్ని గురించి నేను ఏమన్నా చెప్పదలచుకుంటే తర్వాత చెబుతాను. ఈ నిర్దేశక వచ్చిన ఫలితంగా నేను అన్నుండే ముఖ్యమంత్రి పదవిని వదిలి పెట్టాను. కాంగ్రెసు మహా సంస్థలో క్రమశిక్షణ కల పైనికుడిని కాబట్టి ఈ పని చేశాను. ఈ సంస్కృతి నేను నెందిన వాడిని, అంటుకోతే ప్రజా జీవితంలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పిన. నేనిక వాడిని.

దాస్ కమిషన్ నివేదికలో ముఖ్యమైన విషయం ఇది — నా కుమారులు లంచపు విధానాలుగా డబ్బు సంపాదించారు. సంపత్తి కూర్చుకున్నారు. ఈ పని చేయటంలో వారు నా పేరును దుర్వినియోగించుకున్నారు. అదికాక అధికార యంత్రాంగాన్ని కూడాదుర్వినియోగం చేశారు. నా కుమార్లు చేసిన పనులకు నేను ఇప్పుడు అనుభవించక తప్పక వచ్చింది. చరిత్రలో అది ఈ విధంగా జరగటం ఇదే ప్రథమం కాదు.

నా రాజకీయ జీవితంలో ఇది అతి ముఖ్యమైన పరిణామం. ఇప్పుడు ఈ సందర్భంలో నేను బహిరంగంగా నా ఇద్దరు పుత్రులు పనులలోను నాకు ఎటువంటి సంబంధం లేదని ప్రకటిస్తున్నాను. వారు చేసే పనులతో సరసంబంధాలను పనులు కుంటున్నాను. నేను ఈ పనిని ముందునుగానే చేసి వుండ్యుయితే ఎంతో బాగుండేది.

ఊరేగింపులో సంఘర్షణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 22: నిన్న ఝూన్పు బజారులోని కాంగ్రెసు, జనసంఘం ఊరేగింపులు సమీపం ఒక దానిలో ఒకటి కలిసినవి. సారి ఎన్నికలకు నిలబడిన తమ తమ అభ్యర్థులను ప్రచారం చేసే నిమిత్తం ఊరేగింపులను జరిపారు.

ఒక ఇరుకు సందు వద్ద రెండువారి గుంపులు కలుసుకున్నాయి. అయితే వారి వెనుక వస్తున్న వేరొక గుంపు అల్లరి జరగకుండా అడ్డగించటానికి పోలీసు ప్రయత్నించి ఒకరు తెల్పారు.

కాంగ్రెసు ఊరేగింపు వెనుక వచ్చిన పోలీసు దళం స్వల్పంగా అల్లరిని, వారు పరిస్థితిని అదుపులో పెట్టటానికి ప్రయత్నించారు. సందు కాంగ్రెసు సంఘ కార్యాలయ దగ్గిర జనసంఘ కార్యకర్తల మంత్రి శ్రీ మోహన్ అగర్వాల్‌ను రిక్షా పూర్తుకట్టారు. విస్తృతిని సమర్పించారు.

సమీపాలు సుమారు పూర్తి జరిగాక 10 మంది ఎమ్మెల్యేలు కార్యకర్తలు గాయపడ్డారని జనసంఘం కార్యాలయానికి తరలించారని వార్తలు అంతరంగిక వ్యవహారాల మంత్రి కలుసుకుని విన్నవించింది.

ప్రభాత్ - మద్రాసు

విడుదల కానున్నదని ప్రకటించబడుతున్న చిత్రం.

ఎంవారి కోడలు

ఎన్. వి. రామారావు, కృష్ణకుమారి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఎడ్యుకేషనల్ సర్వీసెస్ శాఖ, హైదరాబాద్,

టెండరు నోటీసు నెం. 3-A/64-65

ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ శాఖ క్రింద కృష్ణాజిల్లా నందిగామ, కంకిపాడు — పెనమలూరు — నూజివీడు తాలూకాలకు చెందిన 1680 ఎకరాల అటవీ భూమిలో పునరుద్ధరించిన 620 ఎకరాల అటవీ భూమిలో నిర్మించిన ఆరు సీలింగ్ కాలువల్లో కొరబడుచున్నవి.

2. టెండరు ఫారములు, కంట్రాక్టు ఎగ్రిమెంటులు, స్పెసిఫికేషనులు షెడ్యూల్సుగల సెట్టు ఒకటికి రు. 500/- మరియు అమ్ము కప్పుమ్ము రు. 50/- మొత్తము రు. 550/- చెల్లించి, లూ క్రింది సంతకము దారునుండి కొనవచ్చును. ఈ సొమ్ము తిరుగు బడదు.

డిస్ట్రిక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రైట్ స్లాంక్ దాస్ డివిజన్, శ్రీశైలమువారికి, కర్నూలు జిల్లా, మార్కాపూరు స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియా మీద బ్యాంక్ డ్రాఫ్ట్ ద్వారా చెల్లించవలెను.

1. టెండరు ఫారము, శ్రీశైలమువారి పద్ధ స్థిర డిపాజిట్టుగా వుండవలసిన మొత్తం: రు. 50000 (యాభై వేల రూపాయలు)
2. టెండరు దరఖాస్తుతో ఎర్నెస్టు పైమ్ముగా చెల్లించవలసిన మొత్తం: రు. 28 లక్షలు (ఇరువది ఎనిమిది లక్షల రూపాయలు)
3. టెండరు దాఖలుచేయుటకు ఆఖరు తేదీ: 8-7-64.
4. టెండర్లు దాఖలుచేయుటకు ఆఖరు తేదీ: 16-9-1964.
5. టెండరు డాకుమెంట్లు, స్పెసిఫికేషనులు షెడ్యూల్లు, 15-7-64 తేదీ తరువాత నుండి సమ్మయిచేయబడును.

వి. సూర్యనారాయణ, సూపరింటెండింగ్ ఇంజనీరు, (PWD) శ్రీశైలం ప్రాజెక్టు సర్కిల్, శ్రీశైలం ప్రాజెక్టు, శ్రీశైలం పవ్వు, మార్కాపురం.



వేనవి కాలములో చర్మ బాధలను పొందకుండుటకు



సల్ ఫర్

మెడికేటెడ్ టాయిలెట్ సోప్

మొటిమలు, చమట పొక్కులు, యితర చర్మ బాధలను పోగొట్టి సుఖము నిచ్చును.

BENGAL CHEMICAL
CALCUTTA - BOMBAY - KANPUR

ఒకే ఒక సారిడన్ 'రోష్'

నొప్పిని పోగొట్టును, నీరసమును, నవోత్సాహమును కలిగించును

ఒకే సారిడన్ బిళ్ళ చాలును

ఒక బిళ్ళ ఖరీదు 13 నయా పైసలు

'రోష్' తయారు

విక్రయ కిష్టిబ్యూటర్లు: వార్నర్ లిమిటెడ్

వేంకటేశ్వర:

బి. డి. ఇ., ఎం. ఏ. ఫలితాలు

తిరుపతి, జూన్ 22: 1964 మార్చి, ఏప్రిల్ మాసాలలో జరిగిన బి. డి. ఇ., ఎం. ఏ. డిగ్రీల పరీక్షలలో క్రింది నంబర్లుగల అభ్యర్థులు తత్తీర్ణులైనారు:

బి. ఇడి.

(నూతన నిబంధనలు) పార్టు I

ప్రథమశ్రేణి: లేరు.

ద్వితీయశ్రేణి: —1 2 9 11 13 28 34 40 49 60 64 67 93 106 16 59 69 78 206 37 43 54 66 85 93 మరియు 304.

తృతీయశ్రేణి: 3 6టు8 10 12 14 టు27 29 31 32 35టు39 41 టు 48 50 టు 59 61 టు 63 65 66 68 టు 71 73 టు 82 84 టు 86 89 90 92 94 టు 96 98 99 101 103 05 08 09 11 12 17 టు 20 23 టు 30 32 టు 35 37 38 40 41 43 టు 45 47 49 టు 51 56 టు 58 60 టు 65 67 68 70 టు 73 75 టు 77 79 టు88 90 టు 93 95 96 98 టు 205 207 08 10 టు 18 20 22 టు 36 38 40 టు 42 45 టు 47 49 50 52 55 టు 59 61 62 64 65 67 70 టు 82 86 టు 92 94 టు 303 మరియు 07.

పార్టు-II

ప్రథమశ్రేణి: లేరు.

ద్వితీయశ్రేణి: 1 టు 3 6 8 టు 13 15 16 18 21 23 టు 26 28 29 31 32 34 35 37 38 40 41 43 టు 57 59 టు 67 69 టు71 73 టు 86 89 90 92 95 99 105 06 09 11 12 16 17 23 25 28 టు 30 34 35 38 టు 40 43 45 టు 51 58 టు 62 64 66 68 69 71 టు 75 77 78 80 టు 82 85 86 88 90 93 95 టు 98 203 06 07 10 టు 12 14 టు 22 24 టు 27 29 టు 34 36 37 40 42 47 49 52 టు 58 62 66 67 70 71 73 టు 75 78 టు 82 84 87 89 టు 94 96 98 మరియు 300 టు 04.

తృతీయశ్రేణి: 7 14 17 19 20 22 27 36 39 42 58 68 93 94 96 98 101 టు 03 07 08 18 టు 20 24 26 27 32 33 36 37 41 42 44 57 63 66 67 70 76 79 83 84 87 91 92 94 99 టు 202 04 05 08 09 13 23 28 35 38 41 43 టు 46 48 50 59 టు 61 63 టు 65 68 69 72 76 77 83 85 86 88 95 97 మరియు 99.

క్రింది నంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటించబడును: 4 5 30 72 87 88 91 97 100 04 10 13 టు 15 21 22 మరియు 131.

ఎం. ఏ

బ్రాంచి V (ఎ) ఇంగ్లీషు

పార్టు I: ప్రీవియస్

47 టు 49 51 53 55 టు 58 60 61 63 64 మరియు 68.

క్రింది నంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటించబడును: 43 52 మరియు 64.

బ్రాంచి V (బి)-ఉర్దు

పార్టు I: ప్రీవియస్

98 మాత్రం.

గమనిక:—97 నంబరు అభ్యర్థి ఫలితము తరువాత ప్రకటించబడును.

విదేశాలలో ఉప రాష్ట్రపతి కార్యక్రమం

న్యూఢిల్లీ, జూన్ 22: అల్జీరియా, మొరాక్కో, టునీషియాలలో పర్యటనకు గాను ఉపరాష్ట్రపతి డా. జాకీర్‌హుసేన్ రాష్ట్రపతి తరఫున ప్రత్యేక విమానంలో జూన్ 24 న ఢిల్లీనుంచి బయలుదేరుతారు. ఢిల్లీనుంచి జూన్ 25 రోజు, ఆ రాత్రి అక్కడ గడిపి మరుసటి రోజు-బ్రిస్టల్ విమానంలో కియరో చేరుకుంటారు.

కియరోలో ఆ రాత్రి గడిపి, 26న ఉదయం అల్జీరియాకు బయలుదేరుతారు.

అల్జీరియాలో 5 రోజులపాటు పర్యటిస్తారు. మొరాక్కో, టునీషియాలలో గూడా ఐదేసి రోజులు వుంటారు.

జులై 1 కి డా॥ హుసేన్ రాబాత్ (మొరాక్కో)లో వుంటారు. జులై 6 నుంచి టునీషియా పర్యటన కార్యక్రమం ప్రారంభమౌతుంది.

జూలై 11 న అక్కడినుంచి బయలుదేరి 13 ఉదయానికల్లా అయన ఢిల్లీ చేరుకుంటారు.

నేపాల్‌లో కోసి వరదవల్ల 40 మంది మృతి

పాట్నాందగా, జూన్ 21: కోసీ నదిలో ఆకస్మికంగా పొంగిన దుమ్మల్ల కొన్ని గ్రామాలు జలమయమై సోయాయి 40 మంది మరణించినట్లు తెలియవచ్చింది. ఇళ్ళకూ, పశువులకూ చాలా నష్టం కలిగింది. రైలు సహాయంతో నష్టాన్ని అంచనా వేయడం కూడా సాధ్యపడలేదు.

పేరాగ్రాఫ్

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ప్రచారం ఉధృతం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 21: ఇంటనగరంలో పౌర ఎన్నికలు దగ్గరపడినందున వివిధ సంస్థలవారి ప్రచారం ఉధృతంగా సాగుతున్నది.

చార్మినార్, గుల్‌జార్, హిమాయత్ నగర్ నియోజకవర్గాలలో నేడు కాంగ్రెసు అభ్యర్థులతరఫున ప్రచారానికి పూర్వరంగం పూర్తి చేశారు.

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ

రైల్వే శనివారం కరువు భత్యం

సూత్రాలలో మార్పులు

శ్రీ శర్మ విజ్ఞప్తి

కలకత్తా, జూన్ 22 : దేశంలో అన్ని ముఖ్యమైన పట్టణాల ధరలు పెరిగి వందేళ్ల తెందన నేపథ్యం సంఘం నిర్ణయించిన కరువు భత్యపు ఏర్పాటు సూత్రావళిని మార్చాలని జాతీయ రైల్వే శనివారాల సమాఖ్య కార్యదర్శి శ్రీ ఏ. పి. శర్మ నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

రెండవ నేషనల్ సంఘం కరువు భత్యం నిర్ణయించుటకు గూర్చి చెప్పిన సూత్రాల ప్రకారం జీవన వ్యయసూచి 12 నెలలో గనుక 10 పాయింట్లు పెరిగితే, అప్పుడు కరువు భత్యాన్ని పెంచ వలసి వుంటుంది.

ప్రభుత్వం ఈసిద్ధాంతిని ఆమోదించిందిగాని అమలు జరుగు లేదని, ఇప్పుడు ఈ పద్ధతిని పునః పరిశీలనం చేయవలసిందిగా వున్నదని, మూడు నెలల కొకసారో, ఆరు నెలల కొకసారో ఈ పరిశీలన జరపడం అవసరమని తమ సమాఖ్య సూచించిందని శ్రీ శర్మ అన్నారు. అంతేగాని కరువు భత్యం మొత్తాన్ని మదింపు చెయ్యడానికి ఒక సంఘాన్ని వెయ్యాలి లని గూడా శ్రీ శర్మ సూచించారు.

సమాజ వికాసం కార్యక్రమాలు

మంత్రి హితవు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 22 : సమాజ వికాస కార్యక్రమంలో పని చేస్తున్న జిల్లా స్థాయి స్త్రీ కార్యకర్తల సదస్సులో మాట్లాడుతూ పంచాయతీ మంత్రి డా. ఎం.వి.ఎస్. లక్ష్మీనరసయ్య, జనాభాలో 100కి 50 మంది స్త్రీలని, అందువల్ల స్త్రీ యొక్క శ్రేయస్సుకు సంబంధించిన కార్యక్రమాలకు తగినంత ప్రాధాన్యం ఇవ్వబడు తున్నదని చెప్పారు.

సదస్సుకు జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. రత్నం అధ్యక్షత వహించారు. సదస్సు జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగింది.

తమ ప్రసంగంలో మంత్రి ఇంకా ఇట్లన్నారు : రాష్ట్రంలో సమాజ వికాస కార్యక్రమం బ్లాకుల సంఖ్య తగ్గింపబడుతున్నది. అయినా గ్రామ సేవికలను గాని, ముఖ్య సేవికలను గాని తగ్గించడం వుండదు. ఇలు వంటి పదమును రాష్ట్ర స్థాయిలో జరుపుకుంటే బాగుంటుంది."

కుమారి అతియా సుల్తానా వందన సమర్పణం చేశారు.

"స్త్రీ కార్యకర్తలు" అన్న ఫిలిం ఈ సందర్భంలో ప్రదర్శించ బడింది.



లండన్‌లోని దక్షిణాఫ్రికా రాయబారి డా॥ కారెల్ డివిట్ ఇటీవల ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో ప్రసంగించడానికి వచ్చినప్పుడు, విద్యార్థులు దక్షిణాఫ్రికా విధానాలను వ్యతిరేకిస్తూ, నార్త్‌గేట్ హాల్ వద్ద ప్రదర్శనలు జరుపుతున్నదృశ్యం. —యు పి ఐ]

సారవాక్‌పై ఉద్ధృతంగా గెరిల్లా దళాల దాడి

5 గురు గూర్ఖాల మృతి : ఇండోనీషియాకు శాంతికాంక్ష లేదని టుంకూ

కుచింగ్, (సారవాక్) జూన్ 22: మలేషియా వివాదంపై యిటీవల టోక్యోలో జరిగిన అధినాయక సమావేశం భగ్నమైపోయిన కొద్ది గంటల్లోనే దాదాపు వందమంది ఇండోనీషియన్ గెరిల్లాలు, ఒక మలేషియా రక్షకదళం మీద హఠాత్తుగా విరుచుకుపడి అయిదుగురు గూర్ఖా సైనికులను వధించినట్లు నేడిక్కడ ఒక ప్రకటన జరిగింది.

ఈ పోరాటంలో మరో ఆయిదుగురు గూర్ఖాలు గాయపడ్డారు.

మలేషియన్ రక్షణదళాల ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ దాదాపు వందమంది ఇండోనీషియన్లు యీ పోరాటంలో పాల్గొన్నారనీ, 15 మంది పారాట్రూపర్లు ప్రారంభించబడిన దౌర్జన్య వ్యతిరేకచర్యలో యింత పెద్ద పోరాటం ఎన్నడూ జరిగిఉండలేదనీ చెప్పడించారు.

పశ్చిమ సారవాక్‌లోని లుండూ జిల్లాకు చెందిన రాసా ప్రాంతంలో నిన్నరాత్రి 8-30 నిముషాలకు ప్రారంభమైన యీ దాడి అరగంటలపేపు కొనసాగింది. ఆఖరుకు దౌర్జన్యకారులు తరిమివేయబడ్డారనీ, వారిలో ఎందరు మరణించింది తెలియటం లేదనీ యీ ప్రతినిధి చెప్పారు.

లుండూ, అజ్ఞాతంగా పనిచేస్తున్న ఒక చట్టవిరుద్ధమైన కమ్యూనిస్టు సంస్థకు కేంద్రస్థానం. సారవాక్‌లోని అల్పసంఖ్యాక వర్గమైన చైనీయుల్లో చాలామంది యీ మలేషియా వ్యతిరేక సంస్థలో సభ్యులుగా ఉన్నారు.

రక్షకబలాల పటిష్టీకరణ

రక్షక చర్యలు గెరిల్లా విధ్వంసక చర్యలను ఉద్ధృతం చేయటం ద్వారా దుర్గమ ప్రదేశాలను తమిషుకోట్టటం జరుగుతుందని సారవాక్ ముఖ్యమంత్రి శ్రీ స్టీఫెన్ కెలాంగ్ సింగ్‌కన్ తెలియజేశారు.

ఇండోనీషియాతో పోల్చినప్పుడు తమ బలం కొద్దిదే అయినా, గెరిల్లాలు ఏమాత్రం ముందడుగు వేసినా తిప్పికొట్టటం జరుగుతుందని ఆయనప్పష్టంచేశారు. ఇండోనీషియాతో స్నేహంగా ఉండాలని ఎంత ప్రయత్నించినప్పటికీ ప్రయోజనం లేకపోయిందన్నారు.

సుకర్నో ఉద్దేశం గ్రహించాను-టుంకూ

పెనాంగ్ (ఉత్తర మలేయా), జూన్ 22: టోక్యో అధినాయకసభ చర్చలకు సంబంధించి నంతపరకు, అది జయప్రదం కాలేదనటంలో సందేహం లేదనీ, కాని అధినాయకసభ మొత్తం విఫల మైనదనటం సరికాదనీ, మలేషియా ప్రధాని టుంకూ అబ్దుల్ రహ్మాన్ అన్నారు.

అధ్యక్షుడు సుకర్నోను కలుసుకొని ఉభయులవాదను ఏరీతిగాఉన్నదీ తెలుసుకోవాలనే తన లక్ష్యం సిద్ధించినట్టు తాను భావిస్తున్నానని అయన చెప్పారు. "ఉదాహరణకు అయన మనస్సులో ఏముఉన్నదీ నాకిప్పుడు అవగతమైంది. ఈ దృష్ట్యా చూడబడ్డప్పుడు మా చర్చలు ఉపయోగకరమైనవనే చెప్పాలి" అని శ్రీ టుంకూ తెలిపారు.

ఇండోనీషియా వైఖరి: బ్రిటిష్ లేబర్‌పార్టీ విమర్శ

లండన్, జూన్ 22 : మలేషియా పట్ల ఇండోనీషియా అనుసరిస్తున్న వైఖరి శాంతికి నిజంగా నుప్తిచేయదిగా ఉన్నదని ఈ మొత్తం వ్యవహారాన్ని ఐక్యరాజ్యసమితిలో ప్రస్తావించాలని, లేబర్ పక్షనాయకులు నేడు కామన్సు సభలో సూచించారు. "బ్రిటిష్ రక్షణ మంత్రి శ్రీ పీటర్‌థార్పీ(కన్జర్వేటివ్) యీ సూచనకు సమాధానంచెప్పుతూ యిది విదేశాంగ మంత్రి శ్రీ జార్. ఎ. బట్లర్, మలేషియా ప్రభుత్వాలకు సంబంధించిన విషయమన్నారు

దారుణ ప్రమాదం ఒకని మరణం

తిరుపతి, జూన్ 22 : కాల్వ వంతెనకు కారు కొట్టుకొనడం వల్ల జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించాడు. కారుకు నిప్పు అంటుకుంది.

ఈ ప్రమాదం నిన్న పేర్నాటి, పెర్మడేపల్ల మధ్య జరిగింది. ఎదురుగా వస్తున్న సైకిలును తప్పించుకోడానికి జరిగిన ప్రయత్నంలో కారు ఈ ప్రమాదానికి గురియైంది.

అవినీతి గూర్చి ప్రజల ఫిర్యాదులు

నందా పరిశీలన

న్యూఢిల్లీ, జూన్ 22 : ఆంధ్ర రాష్ట్ర హోంమంత్రి శ్రీ జి. ఎల్. నందా, తమ భవనంలో ఏర్పాటు చేయబడిన సంయుక్త సదాచార సమితి కార్యాలయంలో ప్రజల ఫిర్యాదులు విన్నారు. సమితి కార్యదర్శి శ్రీ భీమసేన్ సచార్‌కూడా అప్పుడు అక్కడ ఉన్నారు.

అవినీతిగూర్చి ప్రసంగించే ఆరోపణలను వినడానికి శ్రీ నందా నిత్యం ఒకగంట వినియోగిస్తారు.

సదాచార సమితి తాలూకు పరిశోధక సంఘం ఈవేళపట్ల ఫిర్యాదులు సమీక్ష చేసుకున్నది. ఈ ఉపసంఘంలో పంజాబ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. ఎన్. భండారీ, శ్రీ బ్రిజ్ కిషన్ చాందీవాలా, శ్రీ దీపక్‌బత్ చౌధరీ, ఢిల్లీ నగర పాలకసంఘం ఉపాధ్యక్షురాలు శ్రీమతి సైనీ సభ్యులుగా వ్యవహరిస్తున్నారు. ఫిర్యాదులు సమోదులయిన అనంతరం శ్రీ నందా వాటిని పేరేపరిశీలించి కలుసుకున్నారు.

నేడు అందిన ఫిర్యాదులలో, ఒకదాని విషయమై ఫిర్యాది తనపేరు వెల్లడించవద్దని కోరాడు. అయితే తగుచర్య తీసుకోగలిగేందుకు అవసరమైన మాచనలు, సమాచారం అందజేశాడు.

మాజీ కేంద్రమంత్రి బేరియాంగ మంత్రికి మాత్రమే తనఫిర్యాదు అందజేయ దలచినట్లు చెప్పాడు.

సదాచార సమితి ప్రతిరోజు సమీక్ష చేయబడిన ఫిర్యాదులను న్యాయమూర్తి శ్రీ ఎ. ఎన్. భండారీ సమక్షంలో వింటుంది. వాటిని పరిశీలించిన అనంతరం, ఫిర్యాదీల సాధక, బాధకాల నివారణకోసం, అయాశాఖలకు పంపటం జరుగుతుంది. తీవ్రమైన ఫిర్యాదులను, మరికొంత దర్యాప్తునిమిత్తం ప్రత్యేక పోలీసు విభాగానికి నివేదిస్తారు.

క్యూబాకు 500 బ్రిటిష్ బస్సులు

లండన్, జూన్ 22 : బ్రిటిష్ లేలాండ్ కార్పొరేషన్ నుంచి మరో 500 బస్సులను కొనడానికి క్యూబా కాంట్రాక్టు ప్రాపకుంది. ఇంతకు ముందు ఈ కంపెనీ దగ్గరే క్యూబా 450 బస్సులు బేరం చేసింది.

శ్రీ సంజీవరెడ్డికి ఘన స్వాగతం

అనంతపురం, జూన్ 22 : కేంద్ర ప్రభుత్వ ఉక్కు, గనులశాఖ మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి మొన్న ఇక్కడికి వచ్చిన సందర్భంగా, ఆయనకు జిల్లా కాంగ్రెసువారు ఘన స్వాగతమిచ్చి, పురోహితులయిందా పూరేగించార్రు.

గుత్తిరోడ్డు ఎద్ద స్వాగతం పలికి శ్రీ సంజీవరెడ్డిని పూరేగింపుగా పి.డబ్ల్యు.డి. ఇన్‌స్పెక్షన్ బంగళాకు పూరేగింపుగా తోడ్కొని వచ్చారు. కేంద్రమంత్రి అయిన తరువాత శ్రీ సంజీవరెడ్డి ఈ పట్టణానికి రావడం ఇదే ప్రథమం. ఈ సందర్భంగా శ్రీ సంజీ. రెడ్డికి ప్రజలు చాలామంది పూలమాలలు వేశారు.

పురపాలక సంఘాధ్యక్షుడు, అనంతపురం జిల్లాపరిషత్ అధ్యక్షుడు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు, కాంగ్రెసు ఎం.ఎల్.ఏలు, ఎం.ఎల్.సిలు, ఎం.పి.లు తదితరులు శ్రీ సంజీవరెడ్డికి సాగతం చెప్పినవారిలో ఉన్నారు.

కేంద్రమంత్రి శ్రీ సంజీవరెడ్డి జిల్లా అధికారులను కలుసుకున్నారు. (స్వ.వి.)

రాష్ట్రవార్తలు

ఏజెన్సీ ప్రాంతాలలో గ్రామీణ పరిశ్రమలు

స్థానపకాశాల పరిశీలన

విశాఖపట్నం, జూన్ 22 : విశాఖపట్నం శ్రీకాకుళంజిల్లాలలోని ఏజెన్సీ ప్రాంతాలలోని గిరిజనులకుగాను గ్రామీణ పరిశ్రమలను ప్రారంభించేందుకుగల అవకాశాలను పరిశీలించే నిమిత్తము ఖాదీ గ్రామీణ పరిశ్రమల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ కె.అరుణాచలం, కార్యదర్శి (ఆంధ్రప్రదేశ్ సర్కిల్) శ్రీ రాఘవన్ గతవారం ఇక్కడికి వచ్చారు.

"గిరిజన ప్రాంతాలలో అక్కడ లభ్యమయ్యే ముడి పదార్థాలతో ప్రయోజనకరమైన గ్రామీణ పరిశ్రమలను ప్రారంభించవచ్చు. ప్రతి పంచాయతీసమితి, ఖాదీ కమిషన్ సహాయ సహకారాలతో, తమ ప్రాంతాలలో ఖాదీ కృషిని చేపట్టేందుకు సన్నద్ధులను ప్రారంభించాలి" అని శ్రీ అరుణాచలం అన్నారు.

విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతాలలో గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికిగల అవకాశాలను గురించి సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టరు శ్రీ బి.ఆర్.కె.శాస్త్రి, ఫారెస్టు కన్సర్వేటర్ శ్రీ మదన్ హాస్పేస్, జిల్లాపరిషత్ కార్యదర్శి శ్రీఅదిల్‌బేగ్, పరిశ్రమలశాఖ అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ ఎన్.వి.నాగేశ్వరరావు, ప్రభృతులు శ్రీ అరుణాచలంతో చర్చలు జరిపారు.

ఆంధ్ర సంస్కృతవేద పాఠశాల ప్రారంభోత్సవం

తెనాలి, జూన్ 22 : తెనాలిలో శ్రీమతి పద్మరెడ్డి నుంగమ్మ గారి ద్రవ్య సహాయంతో నిర్మింప బడిన ఆంధ్ర సంస్కృత వేద పాఠశాలకు ఈ నెల మొదటి వారంలో శ్రీ కోటంరాజు కృష్ణారావు పంతులు ప్రారంభోత్సవం జరిపారు. బీదలకు అన్నదానం జరిగినది. శ్రీ గుడివాడ హనుమంతరావుగారు ప్రారంభోత్సవమునకు వచ్చిన ప్రముఖులకు సత్కారం చేశారు. (సం. వి.)

చినఓగిరాల యువజన విద్యార్థి సంఘం

చినఓగిరాల, జూన్ 22 : పై సంఘం ప్రారంభోత్సవం ఇటీవల శ్రీ బండి వెంకటకృష్ణయ్య అధ్యక్షతన జరిగినది. సంఘాశయములను సంఘాధ్యక్షుడు శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణారావు వివరించారు. ఉయ్యూరు బి. డి. ఓ. శ్రీ వెల్లంకి పూర్ణచంద్రరావు, శ్రీ మారెళ్ల సుబ్బారావు గార్లు సందేశాలిచ్చారు. శ్రీ కడియాలపరుశురామయ్య వందన సమర్పణ చేశారు.

అనంతపురం జిల్లా వైద్యశాఖాధికారి బదిలీ

అనంతపురం, జూన్ 22 : అనంతపురం జిల్లా వైద్యశాఖాధికారి శ్రీ యం. ఏ. శర్మ మచిలీపట్నంకు బదిలీ అయినారు. ఈ సందర్భంగా, వారి గౌరవార్థం పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ డి. నరసింహులుసెట్టి గత శుక్రవారం సాయంకాలం మున్సిపల్ జూబిలీ హాలులో విందు చేశారు. (సం. వి.)

దొంగల బెడద

హనుమాన్ జంక్షన్, జూన్ 22 : ఇటీవల కృష్ణాజిల్లాలో జరుగుతున్న అగ్ని ప్రమాదాలకు భీతి చెందుతున్న ప్రజానీకము ప్రస్తుతం ఈ ప్రాంతములో దొంగల బెడదకు భయపడుతున్నారు. ఈ నెల 15వ తేదీ రాత్రి రెండు గృహములలో దొంగలు జొరబడ్డారు. ఒక ఇంటిలో కొన్ని వస్తువులు, డబ్బు పట్టుకొని పోయారు. మరొక ఇంటిలో ప్రవేశించగా, ఇంటివారు మేల్కొనగా దొంగలు పారిపోయారు. ఈ ప్రాంత మంతటా గ్రామములలో అగ్ని ప్రమాదము జరుగకుండా యువకులు ఉత్సాహంగా కావలా కాస్తున్నారు.

డాక్టర్ డి. ఎస్. రెడ్డికి విద్యాసంస్థల సన్మానం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 22 : డాక్టర్ డి.ఎస్.రెడ్డి తిరిగి మరో అయిదేళ్ల వ్యవధికి ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షునిగా నియమింపబడినందుకు నిన్న హైదరాబాదులోని 20 పరిశోధన సంస్థలు, విద్యా సంఘాలు సుల్తాన్ బజారులోని స్త్రీల కళాశాలలో ఆయనను సత్కరించాయి.

ఆహూత సంఘాధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ అబ్దుల్ లతీఫ్, డాక్టర్ రెడ్డికి సన్మానపత్రాన్ని సమర్పించారు.

చరిత్ర, రాజకీయ, భూగోళ శాస్త్రాలు శాఖలలో ఆఫ్రికన్ విద్యలకు సంబంధించిన ఆచార్యక పాఠ్యాంశ కోర్సులను ప్రవేశపెట్టే ప్రతిపాదన పరిశీలనలో ఉన్నదని డాక్టర్ రెడ్డి తెల్పారు. ఆఫ్రికన్ విద్యల సంస్థను నెలకొల్పటం ప్రస్తుతానికి సాధ్యంకాదని ఆయన తెల్పారు.

మధ్య ప్రాచ్యదేశాలు, అరబ్ దేశాలకు సంబంధించిన చదువులకు అలిగర్ విశ్వవిద్యాలయంతోపాటు ఉస్మానియా విశ్వవిద్యాలయం కూడా తాత్కాలికంగా ఎన్నిక చేయబడిందనీ ఆయన వెల్లడిచేశారు.

శ్రీ లక్ష్మణశాస్త్రి, శ్రీ సలాహుద్దీన్ పవ్యాలు పదివారు. ప్రొఫెసర్ ఎస్.వి.అయ్యర్ (భారత అర్థశాస్త్ర సంస్థ డైరెక్టరు) వందన సమర్పణ కావించారు. ప్రారంభంలో దినాన్ బహదూర్, ఎస్.అరవముది అయ్యంగారు ఉపాధ్యక్షుని మెడలో పూలహారం వేశారు.

ప్రధాని శాస్త్రి మాస్కో యాత్ర

సోవియట్ ఆహ్వానానికి ప్రధానమంత్రి సమ్మతి

న్యూఢిల్లీ, జూన్ 22: తమను మాస్కో రావలసిందిగా వచ్చిన ఆహ్వానాన్ని ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఆమోదించారని విదేశీ వ్యవహారాలశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఈ ఆహ్వానాన్ని సోవియట్ ప్రభుత్వం కొంతకాలంక్రితం అందజేసింది. సోవియట్ ప్రథమ ఉపప్రధాని శ్రీ అనాస్టాస్ మికోయాన్ నిన్న మళ్లీ ఈ సంగతి ప్రస్తావించారు.

అయితే శ్రీ శాస్త్రి మాస్కోయాత్రకు ఇంకా తేదీ నిర్ణయంకాలేదనికూడా విదేశీ వ్యవహారాలశాఖ ప్రతినిధి తెల్పారు.

జులై 7 న లండన్‌లో శాస్త్రి కార్యక్రమం

లండన్, జూన్ 22 : కామన్వెల్త్ ప్రధాన మంత్రుల సమావేశానికి హాజరయ్యే నిమిత్తం ఇక్కడకు వచ్చినమీదట భారతప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి జులై 7 వ తేదీన ఒక విందులో బ్రిటిష్, విదేశీ పత్రికావిలేఖరులను కలుసుకుంటారు.

ఈ విందులో పాల్గొనవలసిందిగా వచ్చిన ఆహ్వానాన్ని శ్రీ శాస్త్రి అంగీకరించారనీ, విందు సందర్భంలో ఆయన ఒక ప్రకటన చేయడమేకాక, విలేకరుల ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వవచ్చునని తెలిసింది. విందు పికాడిల్లీ పార్కవ్‌లోని కేఫ్‌రాయల్‌లో ఏర్పాటుకావుతుంది.

జులై 13 వ తేదీన "ఫ్రెండ్స్ హౌస్"లో ఏర్పాటుకానున్న టాగూర్ స్మారక వార్షికోపన్యాస కార్యక్రమం ప్రారంభోత్సవానికి శ్రీ శాస్త్రి అధ్యక్షత వహిస్తారు. ఈ కార్యక్రమం ఇక్కడ టాగూర్ కేంద్రం ఆధ్వర్యాన ఏర్పాటు అవుతుంది. ఈ ఏడు సర్ రాధాకృష్ణన్ "రెండు సంస్కృతులు,మూడవ ప్రపంచం" అన్న విషయంమీద ప్రసంగిస్తారు.

కామన్వెల్త్ ప్రధానుల సమావేశానికి హాజరయ్యేందుకు శ్రీ శాస్త్రి లండన్ వెళ్లినప్పుడు, ఆయనవెంట భారత విదేశీ వ్యవహారాలశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయ్, ఆయన ప్రధాన ఆంతరంగిక కార్యదర్శి శ్రీ కె రాయ్, ప్రత్యేక సహాయాధికారి శ్రీ రాజేశ్వర్ ప్రసాద్, ప్రధానమంత్రి

Printed and published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Acting Editor P.SriRamulu. Phone: Madras 22244&21747; Hyderabad: 42703.

కొత్త మంత్రివర్గంలో చేరదలచుకోలేదు

డా॥ భార్గవా ప్రకటన: అనారోగ్యం కారణం

చండీఘర్, జూన్ 22 : కైరాన్ మంత్రివర్గం రాజీనామా మూలంగా ఏర్పడనున్న కొత్త మంత్రివర్గంలో తాను చేరనని సంజాబు తాత్కాలిక ముఖ్యమంత్రి డా.గోపీచంద్ భార్గవా నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ విశదంచేశారు.

"నా ఆరోగ్యం బాగుండటం లేదు. ఇదే అందుకు కారణం" అన్నారు.

కొత్త మంత్రివర్గంలో చేరవలసిందిగా తనకు ఆహ్వానం వచ్చే పక్షంలో, ఆ ఆహ్వానాన్ని ఉచిత మర్యాదతో తిరస్కరించగలను అని చెప్పారు.

గత్యంతరం లేని కారణంచేత తాను ఈ తాత్కాలిక ముఖ్యమంత్రి పనికి ఆమోదించానని, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ చనిపోకముందు ఆయనకు తాను మంత్రివర్గంనుంచి తొలగుతానన్న అభిప్రాయాన్ని, రాజీనామా ఇస్తానన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేసి ఉన్నానని, ఆరోగ్యం బాగుండని కారణం చేతనే అట్లా చెప్పడం జరిగిందని డా.భార్గవా తెలియజేశారు.

ఇకముందు తాను ఖాదీ గ్రామోద్యోగ రంగంలో కృషిచేయదలచుకున్నట్లు వ్యక్తం చేశారు.

మౌల్వీ ఫరూక్‌కు ఉద్వాసన

శ్రీనగర్, జూన్ 22 : పవిత్ర కోసం కార్యాచరణ సంఘం నేడు సమావేశమై మిర్ నైజ్ మౌల్వీ ఫరూక్ నాయకత్వంలో అవిశ్వాసాన్ని ప్రకటించడమే గాక, ఆయన స్థానంలో మౌల్వీ అబ్దుల్ అధ్యక్షుడుగా ఎన్నుకొన్నది.

ఈ సమావేశం షేక్ అబ్దుల్లా అభ్యర్థనను పురస్కరించుకొని జరిగింది. ఈ సంఘంలో 45 మంది సభ్యులలో 41 మంది ఈ సమావేశానికి హాజరైనారు.

ఈ సమావేశంలో శ్రీ అబ్దుల్లా తన మీద ఘోరమైన ఆరోపణలు చేశారనీ అందువల్ల తాను సభలోంచి లేచి వచ్చానని మౌల్వీ ఫరూక్ ఆ తర్వాత పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

మీ దృక్పథంలో నాణ్యత ఉన్నప్పుడు—



ఇంకొక పేరును దరిజేరనివ్వకండి!

ఏ ఇతర టీ అయినా, చక్కటి రుచిక, తాజాతనానికి బ్రూక్ బాండ్‌తో సరితూగదు. దీనికి రెండు కారణాలు. ఒకటి, బ్రూక్ బాండ్ వారికి అనుభవం ఉన్నది. సరైన తేయాకులను ఎంచుకొని లక్షణమైన మిశ్రమాలను తయారు చేయటంలో 60 సంవత్సరాలు గడిపారు. రెండవది, బ్రూక్ బాండ్ వారు ప్రతి దుకాణానికి మీరు కొనుక్కొనే దుకాణంతో కలుపుకొని—తాజా సరకులను అందజేస్తారు ప్రతివారం. ఈ కలయిక అతి దుర్లభం. మీకే తెలుసు—మీ అనుభవం వల్ల!

ఎల్లప్పుడూ కొనండి

బ్రూక్ బాండ్ టీ

మంచి టీ, తాజా టీ, ఎంతో రుచికరమైన టీ

JWTBB 1633